# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 6 | మే, 2024 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-4 | కీర్తి కిరీటాలు |
| 4 | బహిరంగ వేదిక |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 9 | తెలంగాణ |
| 10-14 | ఆంధ్ర ప్రదేశ్ |
| 15 | ఒడిశా |
| 16 | ఛత్తీస్గఢ్ |
| 17-18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20 | శిష్టకరణ ఉద్యోగార్థులు |
| 21 | ప్రతిభాస్థలి |
| 21 | వ్యవస్థాపక సీమ |
| 21 | భువన కరణం |
| 22-23 | ఆరోగ్యమస్తు |
| 24 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## మన శిష్టకరణ వాణిని రాజకీయ నాయకులకు వినిపించాలి

ఎక్కడ మనవారు శిష్టకరణ ఆత్మీయ కలయిక సభలు నిర్వహించినా ఎవరు ఏ సంఘంవారు నిర్వహించినాసరే తప్పక హాజరయి మన బలం చూపించండి! ఎన్నికల సమయం కావున వివిధ పార్టీల అభ్యర్థులు మన సభలకు అతిథులుగా విచ్చేసి వారు మన కులానికి ఏమేం చేస్తారో వాగ్ధానాలు చేస్తారు. అభ్యర్థులు చేసిన వాగ్ధానాలను పరిగణనలోకి తీసుకుని ఏ అభ్యర్థికి ఓటేస్తామో అన్నది ఎవరికి వారు వ్యక్తిగతంగా నిర్ణయించుకోవాలి. అదే ఈ సభల ఉద్దేశం.

ఇప్పటికే పలు చోట్ల, రాజకీయ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న శిష్టకరణ ఆత్మీయ కలయిక సభలు జరిగాయి.

30-04-2024 నాడు ఉ. 11 గం.కు. విశాఖపట్నం నార్త్ బాలయ్యశాస్త్రి లే అవుట్ లోని పార్టీఆఫీసులో, శ్రీ పి యన్ మూర్తిపట్నాయక్ గారి ఆధ్వర్యంలో జరిగిన సభలో 30 కుటుంబాలు హాజరయినారు. అలాగే అదే రోజు, గాజువాకలో రాత్రి 7-30గంకు గాజువాక వైయస్సార్సిపి అభ్యర్థి శ్రీ గుడివాడ అమర్నాధ్ గారు అతిథిగా హాజరయిన విశాఖపట్నం శిష్టకరణ ఆత్మీయ కలయిక సభకు, శ్రీమతి అనూషాపట్నాయక్ తదితరులతో సహా సుమారు 350మంది శిష్టకరణాలు హాజరయినారు.

24-04-2024 నాడు విశాఖపట్నంలో యన్ గజపతిరావు, డి.యస్.వి గోపీకృష్ణ మరియు కూరాడ పావని గార్ల ఆధ్వర్యంలో బిజెపి, టిడిపి మరియు జనసేన కూటమి అభ్యర్థి విశాఖ నార్త్ శ్రీ విష్ణుకుమార్ రాజు గారు అతిథిగా హాజరయిన సభకు 100 మంది హాజరయినారు.

02-03-2024 నాడు విజయనగరం పట్టణంలో, శ్రీ కోలగట్ల వీరభద్రస్వామిగారు ముఖ్యఅతిథిగా, జరిగిన శిష్టకరణ ఆత్మీయకలయిక సభకు 600 మందికిపైగా శిష్టకరణాలు హాజరయారు.

07-04-2024 నాడు విశాఖపట్నం గాజువాక టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి శ్రీ పల్లా శ్రీనివాస్ గారు మరియు పార్లమెంటు అభ్యర్థి శ్రీ భరత్ గారు ముఖ్య అతిథులుగా, శ్రీ అక్కుమహంతి రాజా మరియు శ్రీ బలివాడ సత్యారావు గార్ల ఆధ్వర్యంలో శిష్టకరణ ఆత్మీయ కలయిక సభ ఘనంగా జరిగింది.

అదే విధంగా 07-04-2024 నాడు శ్రీకాకుళం పట్టణంలో కూడా, గౌరవ మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు, శ్రీ యం.వి పద్మావతిగారు మరియు యం.పీ అభ్యర్థి శ్రీ పేడాడ తిలక్ గారు ముఖ్య అతిథులుగా, శ్రీ డబ్బీరు శ్రీనివాసరావుగారి ఆధ్వర్యంలో జరిగిన సభకు శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారితో సహా ఎక్కువ మంది శిష్టకరణాలు హాజరయి జయప్రదంచేశారు.

విజయనగరం, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం పట్టణాలలో శిష్టకరణ ఆత్మీయ కలయిక సభలు జయప్రదంగా జరగడం ఆనందదాయకం. అదే విధంగా మిగిలిన జిల్లా కేంద్రాలలో కూడా ఇటువంటి శిష్టకరణ ఆత్మీయ కలయిక సభలు ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అక్కడి స్థానిక నేతలు ఆ దిశగా ప్రయత్నించి, సభలేర్పాటు చేసి, మన శిష్టకరణ వాణిని రాజకీయ నాయకులకు వినిపించాలి. వారి వద్దనుండి స్పష్టమైన హామీలను తీసుకోవాలి. ఈ హామీలన్ని వ్యక్తిగత లాభం గురించి కాకుండా విశాలదృక్పథంతో శిష్టకరణాలకు మేలు చేకూర్చేవిధంగా ఉండాలి. ఆల్ ద బెస్టు.

ఇలాంటి ప్రత్యేకసభలు మన శిష్టకరణాలలో రాజకీయ చైతన్యం పెంపొందించడానికి దోహదపడతాయి. అలాగే ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు మనవారికెంత సహాయపడగలరో తెలుస్తుంది. అయితే ఓటెవరికి వేస్తారనేది వ్యక్తిగత నిర్ణయం. దానిని మనం గౌరవించాలి. ఏదేమయినా 13-5-2024 నాడు పోలింగునాటికి పరిస్థితులను అర్థం చేసుకుని మీకు నచ్చినవారికి ఓటేసి గెలిపించి మన శిష్టకరణాల విస్తృత ప్రయోజనాలకోసం పాటుపడండి.

*సదాశివుని లక్ష్మణరావు*

*విశాఖపట్నం, 30-4-2024*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీ లో).

www.skiv.online

# కీర్తి కిరీటాలు

## శాన్ ఫ్రాన్సిస్కోలోని ఏ.ఐ.ఏ గుర్తింపు పొందిన శ్రీమతి కిరణ్




శ్రీమతి ఉరిటి కిరణ్‌ను AIA (అసోసియేషన్ ఆఫ్ ఇండో-అమెరికన్స్), కాన్సులేట్ జనరల్ శాన్ ఫ్రాన్సిస్కో సహకారంతో విశిష్ట మహిళా పారిశ్రామికవేత్తగా గుర్తించింది. ఈ కార్యక్రమం మార్చి 15వ తేదీన జరిగింది. అక్కడ వారు మరికొందరు సాంకేతిక వ్యాపారవేత్తలు, ప్రసిద్ధ వైద్యులు, ప్రసిద్ధ డ్యాన్స్ మాస్ట్రోలు మొదలైనవారిని కూడా సత్కరించారు.

## చి.మోహిత్ రచించి, స్వరపరిచి పాడిన పాట



బెంగళూరులో ప్లస్ టూ చదువుతున్న శ్రీ అరిగతోట మోహిత్ (శ్రీ అరిగతోట అరవింద్, శ్రీమతి ఎ.అమృత మాధురి కుమారుడు; ఇద్దరు రిటైర్డ్ బ్యాంకు అధికారులు శ్రీ అరిగతోట తిరుపతిరావు, శ్రీ సదాశివుని రాజమోహన్ పట్నాయక్ ల మనుమడు) తన చక్కని పాటను రచించి, కంపోజ్ చేసి, పాడినందుకు అభినందిద్దాం. లిరిక్స్ ఇక్కడ చూడండి: https://youtu.be/jnkrwF7DKxM?i=PxkIU1VoJMwRMtaD

## ప్రపంచ స్కాలర్ ఛాంపియన్ షిప్ లో 6 స్వర్ణ, 1 రజత పతకాలు సాధించిన చి. సాయిప్రేక్ష



.ఇటీవల జరిగిన ప్రపంచ స్కాలర్ చాంపియన్ షిప్ లో 7 పతకాలు (6 స్వర్ణాలు, 1 రజతం) సాధించిన సందర్భంగా హర్యానాలోని గుర్గావ్ లోని షాలోమ్ హిల్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న చి.సాయిప్రేక్ష దశమంతరావు (శ్రీ సుధీర్ దశమంతరావు, శ్రీమతి పద్మజ దశమంతరావు దంపతుల కుమార్తె)ను అభినందిద్దాం.

## 'ద్రోణ' చలనచిత్ర నిర్మాత గా శ్రీ కేశవ ప్రసాద్

సూపర్ డూపర్ కన్నడ మూవీ తెలుగు లో 'ద్రోణ' సినిమాగా రూపాంతరం కాబోతుంది. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ గా శ్రీ కరకవలస కేశవప్రసాద్ పని చేస్తున్నారు. 40 సినిమాలను రైటర్ గా అందించిన కేశవ్, 'ద్రోణ' సినిమాతో కొత్త అవతారం ఎత్తబోతున్నారు. కన్నడ భాషలో ప్రముఖ హీరో రాజ్ కుమార్ కుమారుడు శివరాజ్ కుమార్ కథానాయకుడుగా నటించి మెప్పించిన ఈ చిత్రం త్వరలో మనముందుకు రాబోతుంది. వారికి శుభాకాంక్షలు.

*- బలివాడ హరిబాబు*




## శిష్టకరణ ప్రముఖులు శ్రీ వెంకటరావుకు న్యాయవాద పట్టా

చోడవరం పట్టణం వాస్తవ్యులు, చోడవరంలో ప్రముఖ విద్యా సంస్థ ఆడమ్స్ స్కూలు యజమాని, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కోశాధికారి అయిన శ్రీ బద్రిమహంతి వెంకటరావు మూడు సంవత్సరాల లా కోర్సు (LLB) లో ఉత్తీర్ణత సాధించారు. వయసు పెరిగినా విద్యార్థిగా, అనేక విద్యా సంస్థలకు యజమానిగా, మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉంటూ, ఆరోగ్యరీత్యా ఆసుపత్రులు తిరుగుతూ కూడా నిభాయించుకుంటూ, చాలా మందికి స్ఫూర్తిదాయకం. న్యాయశాస్త్ర పట్టాను అనకాపల్లి శ్రీ షిర్డీ సాయి లా కాలేజ్ కరస్పాండెంట్ శ్రీ వెంకట్రావు మరియు ప్రిన్సిపాల్ శ్రీ శ్రీధర్ గార్లు, 10-4-2024 నాడు జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీ వెంకటరావుగారికి ప్రదానం చేశారు. వీరికి అభినందనలు.



## ఒరియా సినిమాలో నటించిన యల్.ఐ.సి శేఖర్

మన శిష్ట కరణ కుల బంధువు పార్వతీపురం మన్యం జిల్లా కు చెందిన మంచి నటులు శ్రీ బెలగాం చంద్రశేఖర రావు (యల్.ఐ.సి శేఖర్) ఒరియా సినిమా లో నటించారు.

ఆ సినిమా పేరు స్వర్గ ద్వార్. తే 25-02-2024 దీ నాడు జయపూర్ లో యస్.ఆర్ మాల్ థియేటర్ లో ప్రీమియర్ షో ప్రదర్శించడం జరిగినదని తెలియ వచ్చినది. అంతేగాక వీక్షించిన వారి ప్రశంసలు కూడా అందుకున్నట్లు తెలియుచున్నది.

ఆ చిత్రంలో చిన్న పాత్రలో కనిపించినప్పటికీ శ్రీ బెలగాం చంద్రశేఖర్ అద్భుతంగా నటించి అందరినీ ఆకట్టుకున్నట్లు తెలిసిన సందర్భంగా వారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేయుచున్నాము.



## శ్రీ చక్రధర్ కు ఉత్తమ కార్యసాధనకు గాను ఛాంపియన్ అవార్డు




శ్రీ అరసాడ దేవీప్రసాద్ చక్రధర్, వైస్ ప్రెసిడెంట్, మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ (యాక్సిస్ బ్యాంక్ మరియు మాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ జాయింట్ వెంచర్) హైదరాబాద్, 9-4-2024న తన కంపెనీ నిర్వహించిన ఛాంపియన్స్ మీట్‌లో 2023-24 సంవత్సరంలో తన అద్భుతమైన ప్రదర్శనకు ఛాంపియన్ అవార్డును 2024 లండన్‌లోఅందుకున్నారు.

# కీర్తి కిరీటాలు

## గాయకులు శ్రీ రమేష్ కుమార్ కు పురస్కారం




విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం విశాఖపట్నం వారు శ్రీ కె రమేష్ కుమార్ పట్నాయక్, గాయకులు కు ' ఉగాది విశిష్ట కళా ప్రతిభా పురస్కారం' అంద చేశారు. రఘుపాత్రుని మోహన్ రావు మెమోరీస్ అసోసియేషన్ విశాఖపట్నం వారు శుభాకాంక్షలు అందజేశారు.



## శ్రీ రాజారావుకు పెన్షనర్ల సంఘం ఆత్మీయ సత్కారం



ముదరవలసకు చెందిన ప్రముఖ కవి శ్రీ కుప్పిలి వెంకట రాజారావు పెన్షనర్ల సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారికి సంఘ సభ్యులు గౌరవ సత్కారం చేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి కవిత పోటీలలో రాజారావుకు ప్రథమ స్థానం వచ్చినందుకు సంబంధించి ఈ సన్మానం చేసినట్లు పేర్కొన్నారు.

## డా. ఉమాగాంధీ, శ్రీ వెంకటరాజారావులకు మద్రాస్ యూనివర్శిటీ కవిసమ్మేళనానికి ఆహ్వానం



5-4-2024 నాడు మద్రాస్ యూనివర్శిటీ, చెన్నై వారి తెలుగుశాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాదివేడుకలలో కవిసమ్మేళనంలో పాల్గొనడానికి మన శిష్టకరణం కవయిత్రి, ఉపాధ్యాయిని అయిన డా. మురహరిరావు ఉమాగాంధీకి ఆహ్వానం అందింది. అలాగే మరొక శిష్టకరణ కవి శ్రీ కుప్పిలి వెంకటరాజారావు కి కూడా ఆహ్వానం అందింది. వీరిరువురికీ అభినందనలు!

## డాక్టర్ భీమారావు గారికి సన్మానాలు



1) ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా ప్రెసిడెంట్, ప్రొఫెసర్ డా. రంగనాథ్ మరియు అతని భార్య, 30 మార్చి 2024న తమిళనాడులోని హోసూర్‌లో, కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఛైర్మన్ మరియు IEI యొక్క స్కోపస్ పబ్లికేషన్స్ కమిటీ ఛైర్మన్, ప్రొఫెసర్ డా. రఘుపాత్రుని భీమారావు మరియు అతని భార్య ఆశాలతను సత్కరించారు.




2) 15/4/2024న ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారు బెంగళూరులో డా. భీమారావును సత్కరించారు.

3) ఫెడరేషన్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ స్టిట్యూషన్స్ ఆఫ్ ఆసియా అండ్ పసిఫిక్ (ఎఫ్ ఈఐఏపీ) నుంచి ఆహ్వానం



*ఎఫ్ ఈఐఏపీ తరపున.. ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2024 గ్రహీతగా ఐఈఐ నామినేట్ చేసిన ప్రొఫెసర్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు ఎంపికైనట్లు ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ అద్భుతమైన విజయం సాధించిన ప్రొఫెసర్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావుకు మా హృదయపూర్వక అభినందనలు.*

*మే 3, 2024న జరిగే గాలా డిన్నర్ లో పాల్గొనాలని ప్రొఫెసర్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు, ఆయన సతీమణిని ఎఫ్ ఈఐఏపీ సాదరంగా ఆహ్వానిస్తోంది. తైపీ చైనీస్ తైపీలోని ఇల్యూమ్ తైపీ హోటల్ లో మరియు 2024 మే 1 నుండి 3 వరకు వివిధ ఎఫ్ ఈఐఏపీ కార్యకలాపాలలో పాల్గొంటారు, అక్కడ గాలా డిన్నర్ సమయంలో అవార్డు ప్రదానం చేయబడుతుంది.*

*ప్రస్తుతం డిన్నర్ ప్రోగ్రామ్ కు సంబంధించిన వివరాలు ఖరారు అవుతున్నాయి, త్వరలోనే మరిన్ని అప్ డేట్స్ మీకు ఇస్తాము. అదనంగా, ఈవెంట్ సమయంలో గ్రహీత నుండి సంక్షిప్త అంగీకార ప్రసంగానికి అవకాశం ఉంటుంది.*

*ఈ విషయానికి సంబంధించి మీకు మరింత సమాచారం అవసరమైతే దయచేసి మమ్మల్ని సంప్రదించడానికి సంకోచించవద్దు. మరోసారి అభినందనలు. ధన్యవాదాలు.*

*భవదీయులు,*

*ఫెడరేషన్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ స్టిట్యూషన్స్ ఆఫ్ ఆసియా అండ్ పసిఫిక్*

*డాక్టర్ ఆంగ్ క్యో మియోట్ ప్రెసిడెంట్*

లేఖ హృదయ పూర్వక అభినందనలు

## వారణాసిలో ఆసియా వరల్డ్ రికార్డు కు శ్రీమతి సౌభాగ్యలక్ష్మి డాన్స్ విద్యార్థినిలు




విజయనగరం జిల్లా కొండవెలగాడ హైస్కూలులో డాన్స్ టీచర్ గా పనిచేస్తున్న మన శిష్టకరణం ఉపాధ్యాయిని శ్రీమతి మానాపురం సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో నడుస్తున్న "సూర్య తేజ డాన్స్ అకాడమీ" నుండి 22 మంది విద్యార్థినిలను 1-6-2024 నాడు కాశీలో జరిగే ఆసియా వరల్డ్ రికార్డు కోసం సెలెక్ట్ కావడంతో, కాశీలో జరిగే ప్రోగ్రాంకి విద్యార్థినులను తీసుకుని వెళ్తున్నారు. వీరికి శుభాభినందనలు తెలియజేద్దాం.

## కీర్తి కిరీటాలు

### ఎమ్మెల్యే బరిలో శిష్టకరణాలు

1976 కేడర్ ఐ.ఏ.ఎస్, 2004-2010 వరకు ఒడిషా ముఖ్యమంత్రి పెర్సనల్ సెక్రటరీగా, 2010-2013 వరకు ఛీఫ్ సెక్రటరీగా, రిటైరయినతరవాత 2013-14 వరకు ఒడిషా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఛైర్మన్ గా, 2015-2017 వరకు వేదాంతా యూనివర్సిటీ ప్రాజక్టు అధ్యక్షులుగా పనిచేసిన మన జాతిరత్నం శ్రీ బెహరా బిజయ్ కుమార్ పట్నాయక్.

ఈయన ఫిబ్రవరి 2023 నెలలో ఢిల్లీ వెళ్ళి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో ఏ.ఐ.సి.సి కార్యాలయంలో



చేరారు. వీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పర్లాఖిమిడి నుండి ఎమ్మెల్యే గా పోటీచేస్తున్నారు. వీరిని గెలిపించుకునే బాధ్యత ఆ ప్రాంత శిష్టకరణాలపైన ఉంది. తప్పక ఇటువంటి అనుభవజ్ఞుని గెలిపించాలి. వీరికి అభినందనలు తెలియజేద్దాం. మంచి రాజకీయ భవిష్యత్తు ఉండాలని, ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు అందజేద్దాం.

అలాగే, ఏపీ అసెంబ్లీకి జరగబోయే ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వారిలో జేడీ లక్ష్మీనారాయణకు చెందిన జైభారత్ పార్టీ అభ్యర్థిగా శ్రీ జగ్గుమంత్రి వెంకట గణేష్ పోటీ చేస్తునట్టు మా దృష్టికి వచ్చింది. ఆయనకు అభినందనలు, ఆల్ ది బెస్ట్.



### శ్రీ గురునాథ్ కు రైల్వే అవార్డు



ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10 నుండి 16 వరకు నిర్వహించే రైల్వే వారోత్సవాల సందర్భంగా భారతీయ రైల్వేలో చీఫ్ టికెట్ కలెక్టర్ గా పనిచేస్తున్న శ్రీ గురునాథ్ పట్నాయక్ కు నాగ్ పూర్ డివిజన్, ఎస్.ఈ.సి రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ మెడల్ మరియు సర్టిఫికేట్ ను ప్రదానం చేశారు.

## బహిరంగ వేదిక

### ఐ.ఏ.యస్ అంటే పిచ్చి క్రేజ్ మానండి

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ లేదా ఐ.ఏ.యస్ లేదా సివిల్స్ పరీక్షను రాసి కలెక్టరు అవుదామని అందరికి ఒక ఆశ ఉంటుంది. అయితే ఈ సివిల్స్ పరీక్షలో ఉన్న పోస్టులు సుమారు 1100 మాత్రమే ఉంటాయి లక్షలమంది రాస్తుంటారు. అందులో మన శిష్టకరణ విద్యార్థులూ ఉంటారు. అయితే ఈ సివిల్స్ లేదా ఐ.ఏ.యస్ అనేది ఒక పట్టానిచ్చే చదువు కాదు. కాంపిటీటివ్ పరీక్షకు ప్రిపేరవడమే. కానీ ఐ.ఏ.యస్ అనే కల నెరవేర్చుకునేందుకు మన శిష్టకరణాల స్టూడెంట్స్ కనీసం వంద మందికి తగ్గకుండా ఢిల్లీలో ఉండి కోచింగు తీసుకుని నిరంతరం చదువుతూ కష్టపడుతున్నారు. గత 15 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. కానీ ఈ గతం గమనిస్తే ఒక నలుగురైదుగురు శిష్టకరణాలవారే సివిల్స్ పాసై సర్వీసులో చేరారు. అంటే ప్రిపేరుఅవుతున్న వారిలో 1 శాతంకన్నా తక్కువ. ఇలాంటి కష్టముండి, ఫలితం లేకుండా ఉన్న ఈ సివిల్స్ ని వదలడంలేదెందుకు? సివిల్స్ కి వెళ్ళేవారు ఈ క్రిందిసలహాలు పాటించండి:

1) సివిల్స్ పరీక్షకు మామూలుగా ఏ డిగ్రీ అయినాచాలు. దానికి టాప్ మార్కులుండాలి అనిలేదు. కంపార్టుమెంటల్ లో 12 క్లాసు పాసయినాసరే డిగ్రీ ఉంటే ఎలిజిబుల్.

2) మీరు డిగ్రీ లేదా పిజి అయిన వెంటనే ఉద్యోగంలోచేరి ఉద్యోగం చేస్తూ కూడా సివిల్స్ కి ప్రిపేరవవచ్చును. సివిల్స్ కోసం మీ కెరీర్ ని పణంగా పెట్టకండి.

3) మూడుసంవత్సరాల బియే డిగ్రీవారు కూడా సివిల్స్ రాయచ్చు. నాలుగోయేడు కలెక్టరుగా సెలక్టవవచ్చును. అవకాశముంటుంది. వారు ఎంపిక చేసుకునే సబ్జెక్టులనుబట్టి అవకాశముంటుంది.

4) సివిల్స్ ఎయిమ్ ఉంటే డిగ్రీ లేదా పిజి అయిన వెంటనే ఉద్యోగంలో చేరకుండా ఢిల్లీ వెళ్ళి కోచింగు తీసుకుని పరీక్షరాయండి. లక్కీగా అయితే అవుతుంది. లేకపోతే రెండో ఏడాదికి వేరే ఉద్యోగంలో చేరిపోయి మీరు ఢిల్లీలో తీసుకున్న కోచింగు మెటీరియల్ చదువుకుని సివిల్స్ రాయండి. అపుడు మీ కెరీర్ దెబ్బతినదు. సివిల్స్ సెలక్టు అయితే అవవచ్చును.

5) సివిల్స్ కోసం మూడేళ్ళు, ఐదేళ్ళు వేరే ఏదో డిగ్రీ చదువుతున్నట్టు ప్రిపరేషన్ అనవసరం. ముఖ్యంగా మన శిష్టకరణాలవారికి గడిచిన సంవత్సరాలలో సెలక్టయిన మనవారిసంఖ్యను గమనించండి. అందుకని ఒక ఏడాది ఢిల్లీకోచింగు తరవాత ఉద్యోగం లోచేరి కెరీర్ చూసుకుంటూ ప్రిపేరు అవండి. దేశంలో ఎక్కడన్నా పరీక్షరాయచ్చు.

6) సివిల్స్ రాయడానికి తెలుగు మీడియం కూడా ఉంది. అలాగే సబ్జెక్టులు కూడా స్కోరింగువి ఎంచుకోండి. దానివలన సెలక్షన్ ఈజీ అవుతుంది.

7) కాబట్టి సివిల్స్ ఒక్కటే ధ్యేయంగా పెట్టుకుని ఐదారు సంవత్సరాలు వేస్టు చేయకుండా ఉద్యోగం చేసుకుంటూ సివిల్స్ రాయండి. దీనివలన మీ శ్రమ, డబ్బు రెండూ మిగులుతాయి.

8) సివిల్స్ కి వెళ్ళద్దని నేను చెప్పడంలేదు. కానీ ఒకటి రెండు ప్రయత్నాలు మాత్రం చేసి విరమించండి. అందని ద్రాక్షపళ్ళు పుల్లన అనుకుంటూ. లేకపోతే మీకెరీర్ దెబ్బతింటుంది.

9) సివిల్స్ పరీక్షలో నెగ్గినా సరే కలెక్టరు వచ్చే అవకాశం చాలా తక్కువ. టాప్ ర్యాంకు తెచ్చుకోవలసి ఉంటుంది. మనవారిలో డైరక్టు ఐ.ఏ.యస్ కలెక్టర్ అయినవారు నాకుతెలిసి ఒక్కరే గత పదిహేనేళ్ళలో. మిగిలిన తక్కువ సర్వీసులలో చేరినవారే ఉన్నారు. ఈ విపరీతమైన పోటీ ని దృష్టిలో పెట్టుకుని నడుచుకోండి. ఆల్ ద బెస్టు.

10) కోచింగు అవుతూ సివిల్స్ పరీక్షకెళుతున్నవారిలో కాన్ఫిడెన్స్ లెవల్స్ మాత్రం చాలా హైలెవల్లో ఉండడం గమనించిఉంటారు. మొదటి యేడాది ప్రిలిమినరీ పరీక్షే పాసవలేనివాడికి కూడా ఈ కాన్ఫిడెన్స్ లెవల్స్ చాలా ఎక్కువ ఉండి వచ్చేయేడాది అన్నీ పాసవుతాను అని అనడం చూస్తూఉంటాం. అదంతా ఫాల్స్ కాన్ఫిడెన్స్ లెవల్సన్నమాట. ఇందులో ముఖ్యంగా పేరెంట్స్ ప్రెషర్ కన్నా స్టూడెంట్ డిటర్మినేషనే ఎక్కువ ఉంటుంది.

11) ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలలో జీతాలు కలెక్టరు జీతంకన్నా ఎన్నోరెట్లు ఎక్కువ ఉంటుందన్నది మరవకండి. మీరు మీ కంపెనీలో టాప్ పోస్టుకి ఈజీగా వెళ్ళగలరన్నది గుర్తుంచుకోండి.

12) సివిల్స్ రిజల్ట్స్ గత ఆరేళ్ళ ట్రెండ్ ని గమనించండి. మన శిష్టకరణాలు ప్రిపేరవుతున్నవారెంతమంది? సెలక్టయినది ఎంతమంది? ట్రెండ్ ని గమనించుకుని, బేరీజు వేసుకుని సివిల్స్ పరీక్షలకు వెళ్ళండి. ఈ సంవత్సరమైతే ఒక్క శిష్టకరణం విద్యార్థీ సివిల్స్ లో సెలక్టవలేదన్న విషయం గమనించండి.

*- సదాశివుని లక్ష్మణరావు*

## సంపాదకీయం

### నేటి సమాజం లో మన రాజకీయ ఉనికి!!!

అశేష శిష్టకరణ జన బంధువుల కు "లేఖ " నమస్సుమాంజలి.

ఈనెల లో వచ్చిన నూతన సంవత్సర ఉగాది పర్వదినమును భక్తి తో కుటుంబ సభ్యులు, బంధువులతో ఆహ్లాదకరంగా జరుపుకుని ఒక సంతోషకరమైన జ్ఞాపకంగా మిగుల్చుకున్నారని ఆశిస్తున్నాము.

ఈ మధ్య వచ్చిన ఒక లిస్ట్ కులాల వారి గా ఆంధ్రప్రదేశ్ లో ఓటర్లు సంఖ్య. అందులో శిష్టకరణం పేరు లేకపోవడం అనేక చర్చల కు దారి తీసింది. దాదాపు లక్షా ఇరువది వేలు వరకు ఉన్న ఓటర్ సంఖ్య ఇచ్చారు. అంటే మన ఓటర్లు అంతకంటే తక్కువ ఉన్నారా? అందులో కొన్ని కులాల పేర్లు వినలేదు. మరి మన సంఖ్య అంతకంటే తక్కువా? ఈ లిస్ట్ చూసినపుడు నాకు లాగే చాలామంది కులాభిమానుల రక్తం ఉడికిపోయుంటుంది. చాలామంది ఎందుకు ఈ పరిస్థితి అని అడిగారు. ఓటర్ లిస్ట్ ఏ రాజకీయ పార్టీ నాయకుడు చూసినా మనకి ఇచ్చే ప్రాధాన్యత మనము అర్థం చేసుకోవచ్చు.

ఓటర్ జాబితా కంటే ముందు మన కుల సంఖ్య మన దగ్గర ఉందా?

శిష్టకరణ ఐక్యవేదిక ప్రారంభించిన కొత్తలో వారు గూగుల్ ఫామ్ తో కులగణన మొదలుపెట్టారు. అది మధ్య లో ఆగిపోయింది సరైన ప్రోత్సాహం లేక. అనేక విమర్శల మధ్య యువత సై వారు చాలా వరకు గణన చేసి మరల సైలెంట్ అయిపోయారు. ప్రతి సంఘం ఐక్యత తో ఇది సాధించవచ్చు. జిల్లా సంఘం, పట్టణ సంఘాల తో వారి వారి పరిధుల్లో వారివారి గ్రామాల్లో శిష్టకరణ ప్రతినిధుల సహాయంతీసుకుని వారి ద్వారా డీటైల్స్ సేకరించి సంకలనపరిచి అవి పట్టణ సంఘానికి, వారు జిల్లా సంఘానికి, వారు రాష్ట్ర సంఘానికి ఆఖరుగా క్రోడీకరిస్తే రాష్ట్ర జనాభా ప్రాంతాలవారీగా కూడా లెక్క గట్టవచ్చు. దానికి సమయ కేటాయింపు, ఇంట్రెస్ట్ లాంటివి అవసరం. అన్నిటికంటే ముఖ్యంగా ఐక్యత అవసరం. ఎందుకంటే ఒకే వ్యక్తిని రెండు సంఘాలు లెక్కిస్తే కష్టం. అలా అని లెక్కించకపోయిన లెక్కతప్పుతుంది. ముందు ముందు సంఘం సమావేశాల్లో ఈ విషయం చర్చించి, సరైన చర్యలు చేపట్టి, సమాజం లో మన ప్రాధాన్యత నిలబెడుతారని ఆశిద్దాం.

ఇకపోతే ఎటుచూసినా ఎన్నికల వేడి, వేసవి వేడి లాగానే చురుక్కుమంటోంది. మన కులం ప్రాతినిధ్యం ఒక పర్లాకిమిడి లో తప్ప ఇంకా ఎక్కడ లేదు. కొని చోట్ల ఆశించాము. మరి మన లెక్కే మనకి తేలలేదు. ఇంకా చట్ట సభ ల ప్రాధాన్యత లెక్క ఎలా తేలుతుంది? మన సంఖ్యాబలం చూపిస్తే నే కదా, రాజకీయం గా రాణించేది?

కానీ కొంత మంది శిష్టకరణములు వివిధ రాజకీయ పార్టీలలో చాలా ఆక్టివ్ గా పాల్గొంటున్నారు. అవి మాకు అందినంతవరకు సంకలన పర్చి 'రాజకీయాల్లో శిష్టకరణాలు' శీర్షిక లో పొందుపరిచాం. వీరి గురుంచి తెలుసుకుని మరింతమంది శిష్టకరణములు రాజకీయాల్లో రావడానికి ఆసక్తి చూపించవచ్చు. వారికి అభినందనలు అందచేద్దాము.

ఆఖరుగా...

అర్హులైన ప్రతిఒక్కరు ఈ నెల ఓటింగ్ లో పాల్గొని వారివారి ఓటుహక్కును వినియోగించుకుని మన బాధ్యత నెరవేర్చుదాం. కర్తవ్యం పాటిద్దాము.

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు"

*-జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

## ముఖాముఖీ

### భూమిని దాటాలనే ఆకాంక్ష

*వామనుడు ఒక పాదాన్ని భూమిపై, మరొక కాలు ఆకాశంపై, చివరిదాన్ని బలి చక్రవర్తిపై ఉంచాడు. ఈ రోజు మనం అంతరిక్షంలో తన రెండవ పాదం వేయాలనుకునే ఆకాంక్షిస్తున్న శిష్టకరణం బాలుడితో ఉన్నాము. మూడవది మరియు చివరిది మన ఊహకు అందనిది. కానీ అతనికి రాబోయే రోజుల్లో మరో ప్రదేశం/గ్రహం ఉండవచ్చు. లేఖ కేంబ్రిడ్జ్ బోర్డులో 6వ తరగతి చదువుతున్న* ***చిరంజీవి వెంకట్ రామన్ పట్నాయక్*** *గురించి మాట్లాడుతోంది. అతను భూమిని దాటి అంతరిక్షంలోకి వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాడు. అతనికి, ఇది ఒక ప్రకటన కాదు, కానీ ఒక కల. మైక్రోసాఫ్ట్ టెక్నాలజీ అసోసియేట్ (MTA) సర్టిఫికేట్ సాధించిన అతి చిన్న వయస్కుడు. గూగుల్‌లో "youngest to get microsoft technology associate" అని టైప్ చేసి, స్క్రీన్‌పై ఏమి కనిపిస్తుందో చూడండి. మనం ఇప్పుడు అతనితో మాట్లాడదాం.*

**అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికతపై మీ ఆసక్తిని రేకెత్తించిన విషయం మాకు తెలియజేయగలరా?**

ఖచ్చితంగా! చంద్రయాన్-2 కమ్యూనికేషన్ నష్టం తర్వాత 2019లో అంతరిక్షంపై నాకు అత్యంత ఉత్సుకత మొదలైంది. ఈవెంట్ యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని చూసినప్పుడు అంతరిక్ష పరిశోధన మరియు అంతరిక్ష శాస్త్రం యొక్క అనువర్తనాల గురించి నాకు ఆసక్తి కలిగింది. అప్పటి నుండి, నేను మరింత తెలుసుకోవడానికి మరియు ఈ ఫీల్డ్‌కి సహకారం అందించడానికి ప్రేరేపించబడ్డాను.

**ఆకట్టుకుంది! మీరు విద్యావరంగా అంతరిక్ష శాస్త్రంలో మీ ఆసక్తిని ఎలా కొనసాగించారు?**

నా అవగాహనను మరింతగా పెంచుకోవడానికి నేను అనేక చర్యలు తీసుకున్నాను. ఉదాహరణకు, నేను MIT నుండి "ఇంజనీరింగ్ ది స్పేస్ షటిల్"పై 2-నెలల ఆన్‌లైన్ శిక్షణ కోర్సును పూర్తి చేసాను, అక్కడ నేను క్లిష్టమైన వ్యవస్థలు మరియు అంతరిక్ష నౌక రూపకల్పన గురించి తెలుసుకున్నాను. అదనంగా, నేను రాకెట్ భాగాల కోసం 3D డిజైన్ మరియు ప్రింటింగ్‌లో నైపుణ్యాలను మెరుగుపరిచాను మరియు వాతావరణ డేటా కొలత కోసం సెన్సార్‌లను ఉపయోగించడంలో నైపుణ్యాన్ని పొందాను. అదనంగా, నేను రాకెట్ భాగాల కోసం 3D డిజైన్ మరియు ప్రింటింగ్‌లో నైపుణ్యాలను మెరుగుపరిచాను మరియు వాతావరణ డేటా కొలత కోసం సెన్సార్‌లను ఉపయోగించడంలో నైపుణ్యాన్ని పొందాను.

**మీరు నేర్చుకోవడానికి అంకితభావంతో ఉన్నారని స్పష్టంగా తెలుస్తుంది. అంతరిక్ష కార్యక్రమాలలో మీ ప్రమేయం గురించి మాకు చెప్పగలరా?**

అఫ్ కోర్స్! నేను అంతరిక్ష్ మరియు స్పేస్ డిఫెన్స్ ఎక్స్‌పో వంటి ఈవెంట్‌లలో చురుకుగా పాల్గొన్నాను, అక్కడ నేను రాకెట్రీ మరియు అంతరిక్ష కార్యక్రమాలపై చర్చల్లో నిమగ్నమై ఉన్నాను. నేను కాన్ఫరెన్స్ ఆన్ సర్క్యూట్‌లు, పవర్ మరియు ఇంటర్నల్ సిస్టమ్స్ (CCPIS) వంటి కాన్ఫరెన్స్‌లలో కూడా సమర్పించాను, ఇక్కడ నేను భూమి మౌలిక సదుపాయాలు మరియు అంతరిక్ష పరిశోధనలను రూపొందించే సాంకేతిక ఆవిష్కరణల గురించి చర్చించాను. అంతేకాకుండా, IASC మరియు NASA ద్వారా ఆస్టరాయిడ్ హంట్ ఛాలెంజ్ వంటి పౌర విజ్ఞాన కార్యక్రమాలకు నేను సహకరించాను, గ్రహశకలాలను ట్రాక్ చేయడానికి కంప్యూటర్ విశ్లేషణను ఉపయోగిస్తాను.



**అంతరిక్ష రంగంలో భవిష్యత్తు కోసం మీ ఆకాంక్షలు ఏమిటి?**

నా అంతిమ లక్ష్యం ఒక వ్యోమగామిగా మారి అంతరిక్ష పరిశోధనలు మరియు పరిశోధనలకు సహకరించడం ద్వారా నా దేశానికి సేవ చేయడం. ఈ రంగానికి అర్థవంతమైన సహకారం అందించడానికి నా విద్యను కొనసాగించడానికి మరియు అంతరిక్ష సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనడానికి నేను కట్టుబడి ఉన్నాను.

**తండ్రి:** కుల్దీప్ పట్నాయక్, మాజీ బ్యాంకర్, సంబల్ పూర్ (ఒడిషా)

**తల్లి:** శ్రీమతి డబ్బిరు ప్రమీలా కుమారి, Dy. మేనేజర్

**తాత (నాన్నగారినాన్నగారు):** కీ.శే. రఘుపాత్రుని ఈశ్వర్ కుమార్, రిటైర్డ్ హెడ్ క్లర్క్, మేజిస్ట్రేట్ కోర్టు, ఫుల్బాణి

**స్వస్థలము:** ఇచ్ఛాపురం

**తాత (అమ్మగారి నాన్నగారు):** కీ.శే. డబ్బిరు వరాహ నరసింహం ప్రసాద్, రిటైర్డు టెక్నికల్ మేనేజరు, రూర్కెలా స్టీల్ ప్లాంట్, రూర్కెలా

**స్వస్థలము:** అనకాపల్లి

**మీరు మీ విజయాన్ని ఎవరికి ఆపాదిస్తారు?**

నా తల్లిదండ్రులు శ్రీ కులదీప్ పట్నాయక్ మరియు శ్రీమతి ప్రమీలా కుమారి పట్నాయక్ గార్ల మద్దతు మరియు అవిశ్రాంత ప్రోత్సాహం.

**మీరు లేఖ మరియు వారి వెబ్‌సైట్ www.skiv.online గురించి ఏదైనా చెప్పాలనుకుంటున్నారా?**

లేఖ అనేది నెలవారీ టాబ్లాయిడ్. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాల గురించి ఆసక్తికరమైన వార్తలు, కథనాలు మొదలైన వాటితో చక్కగా మరియు వృత్తిపరంగా రూపొందించబడింది. నేను క్రమం తప్పకుండా లేఖ చూస్తాను. మన లేఖలో కనిపించడం గర్వంగా ఉంది.

*సారే జహాఁ సే అచ్ఛా..... అంతరిక్షం నుంచి అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారికి రాకేష్ శర్మ సమాధానం ఇచ్చారు. మన శిష్టకరణం నుండి ఒక రోజు అదే వినడానికి వేచి ఉండండి. చిరంజీవి వెంకట్ రామన్ పట్నాయక్ తన లక్ష్యాలను సాధించడానికి లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తుంది. అంతరిక్షం నుండి భూమికి తిరిగి వచ్చిన వ్యోమగామిగా అతనిని మళ్లీ ఇంటర్వ్యూ చేయాలని కూడా లేఖ కోరుకుంటుంది. శిష్టకరణం వామనుడికి ఆల్ ది బెస్ట్.*

***---ఇంటర్వ్యూ: సదాశివుని లక్ష్మణ్ రావు***

***--సేకరణ -జన్నుమహంతి వెంకట చంద్రబాబు***

***---సంకలనం: మంత్రి నరసింహారావు***

# ఆలంబన క్షేత్రం

## మరోసారి తమ మానవత చాటిన గాజువాక సంఘ సభ్యులు

అరునోదయ నగర్, సుందరయ్య కాలనీ, గాజువాక వాస్తవ్యులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు (03-04-2024), సాయంత్రం 4:50 నిముషాలు కు మరణించారు. గత 4 సంవత్సరాలు గా రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యి డయాలసిస్ తో జీవనం కొనసాగించినా కూడా, చివరికి బ్రెయిన్ స్ట్రోక్ తో OMINI RK, KGH లలో అత్యవసర ట్రీట్మెంట్ ని పొందుతు తుది శ్వాస విడిచారు. ప్రస్తుతం వీరి కుటుంబ ఆర్ధిక పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారడం చేత, మన కులం లొ ఉన్న సభ్యుల చే వీలున్నంత లొ తమవంతు ఆర్ధిక సహాయం కావాలని, సహాయం కోసం చేయి చేయి కలపగలరని గాజువాక శిష్టకరణ సంఘం వారు, ప్రతీ ఒక్కరిని వాట్సాప్ మెసేజ్ ద్వారా పిలుపు నివ్వగా, శ్రీనివాస్ రావు గారి కుటుంబం నకు అండగా నిలబడుటకు కొంతమంది ముందుకు వచ్చి 31,500/ రూపాయలను సమకూర్చారు. ఈ మొత్తాన్ని 10-04-2024 తేదీన ఏలూరి శ్రీనివాసరావు గారి కుటుంబమునకు సంఘం పెద్దలు అందచేసినారు. దహన సంస్కారం కూడా సంఘం వారు పూర్తి సహాయ సహకారములు తో పూర్తి చేసినారు.



## ‘మేమున్నాం సేవా సంస్థ’ సేవాకార్యక్రమం

పెడన పట్టణం రామలక్ష్మి వీవర్సు కాలనీకి చెందిన చేనేత కార్మికుడు, రెక్కాడితే గాని డొక్కాడని నేతన్న శ్రీ పిచ్చుక రామకృష్ణకు 50 ఏళ్ళు. ఈ మధ్యనే అనారోగ్య సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకోవడం వల్ల, కుటుంబం గడపడం చాలా కష్టంగా ఉందని, సంస్థను ఆశ్రయించగా, వారికి తక్షణ సహాయంగా మందుల కొరకు 2000/- నగదు మరియు మూడు నెలలకు సరిపడ (నిత్యవసర సరుకులు) ‘మేమున్నాం సేవా కిట్టు’ ని వారి కుటుంబ సభ్యులకు ‘మేమున్నాం సేవా సంస్థ’ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి సారథ్యంలో అందించడం జరిగింది.

గత నాలుగు సంవత్సరాల కాలం నుండి ఇటువంటి సేవలు నిర్విరామంగా కొనసాగించడం ఆనందంగా ఉందని సంస్థ ఛైర్మన్ తెలపగా, స్థానికులు మేము కూడా మీతో కలిసి సభ్యులుగా కొనసాగుతాం అని సంస్థను ఆశీర్వదిస్తూ, వారి సహాయం కూడా సంస్థకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం లో వీల్ చైర్ వితరణ

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక శాఖ నెల వారి సమావేశం లో, తోకాడ గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న పూడిపెద్ది వరప్రసాద్ గారికి "వీల్ చైర్" వితరణ జరిగింది. ఈ సమావేశం సందర్భంగా చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు, అధ్యక్షులు M V సుబ్బరాజు, కార్యదర్శి బలివాడ సత్యారావు, కో చైర్మన్ D V ప్రసాద రావు, కోశాధికారి D పావని, డైరక్టర్ G పద్మావతి, డైరక్టర్ కంటిమహంతి గోవింద రావు, ఏరియా కార్యదర్శి GSN రాజు, సలహాదారు S అప్పారావు, సభ్యులు మణిపాత్రుని సత్యనారాయణ, సివ్వాం రమేష్, గాజువాక అనుబంధ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు అయిన కూర్మన్నపాలెం యూనిట్ కార్యవర్గం, కారుమూరి మహేశ్వరరావు, ఉక్కునగరం యూనిట్, శ్రీనువాసరావు, శాంతిరథం డ్రైవర్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు గారు మాట్లాడుతూ గాజువాక మానవతా సంస్థ ప్రారంభమైన దగ్గర నుండి సుమారు 280 పార్థివదేహాలకు శాంతిరథం పంపించడం, అలాగే ఫ్రీజర్ ఉపయోగం కూడా సుమారు వంద పార్దివ దేహాలకు పంపించడం, మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, పర్యావరణం పరిరక్షణకు కృషి చేయడం గురుంచి ప్రస్తావించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లో చేస్తున్న సేవలు ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే వ్యవస్థాపకులు పిలుపు మేరకు కనుక ఎక్కువమంది సభ్యులు ఇందులో భాగస్వామ్యం అయి మన సమాజంనకు సేవచేసే భాగ్యం కల్పించడంపై అవగాహన చేయడం జరిగింది.



## చి. వరుణ్ తేజ్ కు హెల్పింగ్ హాండ్స్, లిఫ్టింగ్ హ్యాండ్స్ సహాయం

గత నెలలో 'లేఖ'లో నివేదించినట్లుగా, కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న సదాశివుని సుధాకర్ కుమారుడు చి.వరుణ్ తేజ్ (9)ను ఆదుకునేందు కు . 14 -03 - 2024, గురువారం నాడు ₹40,390/- లను యూనియన్ బ్యాంక్ చెక్కు నెంబర్ : 000736 / 14 -03 - 2024 ద్వారా Tata Medical Centre Trust పేరున వారి బంధువు శ్రీ కుప్పన్నగారి చందు రాంప్రసాద్ మరియు శ్రీ కన్నాం నిఖిల్ కుమార్ సొసైటీ సభ్యులు శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ మరియు శ్రీ పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్ హైదరాబాద్ లో అందిచడం జరిగింది

న 07.04.2024 .వ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది11 అలాగే మన వార్త కు స్పందించి శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ సంస్థ -/51,001.అల్లిపురంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో వారు శ్రీ సుధాకర్ బావమరిది శ్రీ రఘుపాత్రుని కమల్ కు రూ .ముగిసిందని ప్రకటించారు 11 .అందజేశారు. దీంతో వారి ఈవెంట్ నెం





# ఆలంబన క్షేత్రం

## విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ మజ్జిగ పంపిణీ



తాను స్థాపించిన శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందలాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నేడు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కీర్తి పట్నాయక్.

మురళీనగర్, జ్ఞానాపురం తదితర ప్రాంతాల్లో రోజంతా తన సొంత ఖర్చులతో మజ్జిగ పంపిణీ చేస్తూ వేసవి తాపాన్ని తగ్గించే కృషి చేస్తున్నారు కీర్తి పట్నాయక్.

## హిరమండలంలో చలివేంద్రం ఏర్పాటు



హిరమండలం (శ్రీకాకుళం జిల్లా): వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చే విధంగా చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తారక రామ హోటల్ నిర్వాహకులు కోట్నీ సోమేశ్వర స్వామి పేర్కొన్నారు. న్యూ బ్యారేజి సెంటర్ లో శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా బాట సారుల కోసం మజ్జిగ , మంచి నీరు పంపిణీ చేస్తున్న శిష్టకరణ సంఘం సభ్యులను అభినందించారు.

కార్యక్రమంలో సర్వశ్రీ ఆర్. గోవింద పట్నాయక్, ఎన్. శ్రీనివాసరావు, ఎ. సురేష్, బి. శ్రీనివాసరావు, బి. జగన్, ఎస్. రామశంకర్, బి. సుధాకర్, డి. కృష్ణారావు, బి. రామకృష్ణ, కె. గణేష్, బి. దుర్గా ప్రసాద్, ఎస్. నగేష్, ఎన్. కిరణ్, యు. రాజేష్, యు. జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం







శ్రీకాకుళం జిల్లా కీ చెందిన కీ. శే. Ch. సూర్య అఖిల్ కుమార్ గారి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న శాంతా కళ్యాణ్ అనురాగ నిలయంలో ఉన్న చిన్నారులకు, మరియు సి.వి. నాగజ్యోతి ఆనంద నిలయంలో ఉన్న వృద్ధులకు భోజనం ఏర్పాట్లు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ పి. జగన్ మోహన్ రావు గారు మరియు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## డా. అరికతోట కనకరాజు విరాళాలు-ఏప్రిల్-24



1)తన తండ్రి శ్రీ ఉదయభాస్కర్ పేరు మీద, శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు సారథ్యంలోని మణి పాత్రుని క్రియేటివ్ అకాడమీ, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ అరికతత కనకరాజు ఉమా దంపతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రూ. 5000/- శ్రీ కనకరాజు విరాళాలు అకాడమీ కు అందించారు.

2) రిక్షా తొక్కి పూట కడుపు నింపుకునే కార్మికులకు వేడిని తట్టుకోవడానికి క్యాప్ లను శ్రీ కనకరాజు పంచారు.





3) కళ్యాణ మండపానికి విరాళం- శ్రీకాకుళం పీఎం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక కళ్యాణ మండపానికి డాక్టర్ కనకరాజు,ఉమ దంపతులు రూ. 10, 000/- విరాళం కమిటీ సభ్యులు శ్రీ పొలుమహంతి జగన్మోహన రావు కు అందజేశారు. వివాహాలు తదితర కార్యక్రమాలు నిర్వహించుకునే విలువ తక్కువ ధరలో ఫంక్షన్లు చేయడానికి ఇది పేద మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడుతుందన్నారు..

# ఆలంబన క్షేత్రం

## శ్రీదేవి ట్రస్ట్ 22 వ వార్షికోత్సవము – అన్న సంతర్పణ

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్టు 22 వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం మురళినగర్ శ్రీదేవి పార్కులో మున్సిఫల్ పారిశుధ్య కార్మికులకు మరియు పేదలకు, నిరాశ్రయులకు 120 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం చేయడం జరిగింది.



## ఉచిత వైద్య శిబిరము



అల్లిపురం భీమనగర్ దగ్గర ఉచితంగా డాక్టర్ సురేష్ బాబు గారు వాళ్ళ తండ్రిగారు కుప్పిలి వెంకట రామ ప్రసాద్ రావు గారి జ్ఞాపకార్థం వైద్య శిబిరము నిర్వహించారు. దీనికి ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖ జిల్లా కన్వీనర్, సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు గారు సుమారు 300 మందికి బిపి, షుగర్, బ్లడ్ గ్రూపు, వంటి వైద్య పరీక్షలు చేసి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఈ కాలంలో ముఖ్యంగా వచ్చే వడదెబ్బ దాని లక్షణాలు నివారణ వేసవి జాగ్రత్తలు గురించి చెబుతూ, ప్రజలు ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యకాలంలో ఆరుబయట ఎండలో తిరగరాదు అన్నారు. దీని వలన శరీరము ఎక్కువ నీటి శాతం తగ్గి ఉష్ణోగ్రత పెరిగి వడ దెబ్బకు గురవుదురు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, పాలిచ్చే పిల్లలు, తప్పనిసరి ఎండలోనికి వెళ్ళవలసి వచ్చినప్పుడు తెలుపు రంగు చేనేత వస్త్రాలు ధరించడం, తలకు టోపీ పెట్టుకోవడం లేదా గొడుగు పట్టుకోవడం ఏమీ లేకపోతే చేతి రుమాలు కప్పుకోవడంవంటివి వంటివి చేయాలి. మంచినీళ్లు కొబ్బరినీళ్లు, సగ్గుబియ్యం జావా, బార్లీ, వంటి పానీయాలు పదేపదే తాగాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తి నీరసంగా, మగత నిద్రగా ఉంటుంది, జ్వరంగా ఉంటుంది, తల తిరగడం ఉంటాయి. వడ దెబ్బ తగిలిన వ్యక్తికి త్వరగా నీడనున్న ప్రదేశానికి చేర్చి, ఒళ్లంతా తడిగుడ్డతో ఉష్ణోగ్రత సాధారణీటికి వచ్చేవరకు తుడవాలి. ఈ కార్యక్రమంలో పీ.ఎం.పీ సంస్థ సభ్యులు, కె.ఎం.కే ప్రసాద్, ఆనంద్, వంశీకృష్ణ, సూర్య, తదితరులు పాల్గొన్నారు. సురేష్ మాట్లాడుతూ తన వైద్య సేవలు ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ప్రతి రెండు నెలలకు ఒక క్యాంపు ఇక్కడ పెట్టిందుకు ఆలోచన చేస్తున్నాం అన్నారు.

Free Medicines

by courier for 100 days

SOLEN
PHARMACEUTICALS

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

CONTACT: 8074800939

## 'మేమున్నాం సేవా సంస్థ' సేవాకార్యక్రమం





పెడన పట్టణం రామలక్ష్మి వీవర్సు కాలనీకి చెందిన చేనేత కార్మికుడు, రెక్కాడితే గాని డొక్కాడని నేతన్న శ్రీ పిచ్చుక రామకృష్ణకు 50 ఏళ్ళు. ఈ మధ్యనే అనారోగ్య సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకోవడం వల్ల, కుటుంబం గడపడం చాలా కష్టంగా ఉందని, సంస్థను ఆశ్రయించగా, వారికి తక్షణ సహాయంగా మందుల కొరకు 2000/- నగదు మరియు మూడు నెలలకు సరిపడ (నిత్యవసర సరుకులు) 'మేమున్నాం సేవా కిట్టు' ని వారి కుటుంబ సభ్యులకు 'మేమున్నాం సేవా సంస్థ' ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి సారథ్యంలో గు సంవత్సరాల కాలం నుండి ఇటువంటి సేవలు నిర్విరామంగా కొనసాగించడం ఆనందంగా ఉందని సంస్థ ఛైర్మన్ తెలపగా, స్థానికులు మేము కూడా మీతో కలిసి సభ్యులుగా కొనసాగుతాం అని సంస్థను ఆశీర్వదిస్తూ, వారి సహాయం కూడా సంస్థకు అందిస్తామని హామీ ఇవ్వడం

## 'మనవాళ్ళకు మన సాయం' వారి మరో సహాయం



ఆర్ధిక ఇబ్బందులలో వున్న పాలిటెక్నిక్ విద్యార్ధి రాజమహంతి ప్రణయ్ గోవింద సాయి కుటుంబానికి 'మనవాళ్ళకు మన సాయం'గా రూ.10,000/- అక్షరాలా పది వేల రూపాయలను శ్రీ బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) చేతుల మీదుగా అందజేయడం జరిగింది. రాజమహంతి రామారావు పట్నాయక్ కుమారుడయిన ప్రణయ్ పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. భవిష్యత్తులో కూడా పిల్లల చదువు విషయంలో ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకు రమ్మని రామారావు పట్నాయక్ కుటుంబానికి జయబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో జయబాబుతో పాటు శిష్టకరణ సంఘం కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు, 'మనవాళ్ళకు మన సాయం' గ్రూపు అడ్మిన్ పక్కి రవీంద్రనాథ్, బెలగాం రమేష్ పాత్రుడు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట - ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించనున్న ఐస్కా



ప్రియమైన శిష్టకరణం సంఘం సభ్యులకు,

AISKA నుండి శుభాకాంక్షలు.



AISKA యొక్క ప్రెసిడెంట్ మరియు EC సభ్యులు తరపున భారతదేశం అంతటా వివిధ రాష్ట్ర బోర్డులు, CBSE, ICSE మరియు ఇతరులు నిర్వహించిన 2024 యొక్క Xth (SSC) మరియు XIIth (HSC, PUC లేదా ఇంటర్మీడియట్) పరీక్షల్లో విజయం సాధించిన మా విద్యార్థులందరికీ అభినందనలు.

వారందరూ రాబోయే నెలల్లో వివిధ ఉన్నత విద్యా కోర్సుల కోసం ప్రవేశ / పోటీ పరీక్షలకు హాజరు కావాలని మరియు మరిన్ని కెరీర్‌లను విజయవంతం చేయాలని మేము కోరుకుంటున్నాము.

2023వ సంవత్సరం మాదిరిగానే, AISKA పైన పేర్కొన్న పరీక్షలలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని ప్రతిపాదిస్తుంది మరియు మే 31, 2024 లోపు వారి విద్యావిషయక విజయాల వివరాలను అందజేయవలసిందిగా తల్లిదండ్రులు / సంరక్షకులు / విద్యార్థులను అభ్యర్థించింది. అన్ని రాష్ట్రాలు / యు.టి. ల నుండి సమాచారం అందుకున్న తర్వాత, అవార్డు గ్రహీతల తుది జాబితా, కార్యక్రమం యొక్క తేదీ, మరియు వేదిక, అటువంటి తల్లిదండ్రులు / విద్యార్థులు ఈవెంట్‌కు హాజరు కావాలని సూచించబడుతుంది.

**దయచేసి కింది డేటాను సమర్పించండి:**

1. విద్యార్థి పూర్తి పేరు
2. తండ్రి / తల్లి పేరు
3. పరీక్ష పేరు
4. బోర్డు పేరు
5. మొత్తం / పొందిన మార్కుల శాతం
6. పూర్తి పోస్టల్ చిరునామాతో స్థలం / నివాస రాష్ట్రం
7. మొబైల్ నంబర్(లు)
8. ఇమెయిల్ ఐడి
9. ఏదైనా ఇతర సంబంధిత సమాచారం (పాఠశాల / కళాశాల / రాష్ట్ర / బోర్డు స్థాయిలో మెరిట్ ర్యాంక్ మొదలైనవి).

దయచేసి AISKAకి అవసరమైన పూర్తి సమాచారాన్ని సమర్పించాలని నిర్ధారించుకోండి. మార్క్స్ షీట్ కాపీలు తప్పనిసరి.

ఈ వివరాలను వాట్సాప్ మెసేజ్‌లో పంపాలి

డాక్టర్ చౌదరి ప్రసాద్ (మొబ్ 9482549472 / 9242124642), లేదా శ్రీ డి నరేష్ కుమార్ పట్నాయక్ (9640567625), లేదా శ్రీ బెహరా నాగభూషణ రావు (9440059186)

శుభాకాంక్షలు :

*- డి.వి. కృష్ణారావు శిష్టకరణం, అధ్యక్షుడు, AISKA, హైదరాబాద్.*

# సౌభ్రాతృత్వ పుట - తెలంగాణ



## "స్వా" హైదరాబాద్ ఉగాది పంచాంగ శ్రవణం



శిష్టకరణం సంక్షేమ సంఘం (స్వా) హైదరాబాద్ వారు 09/04/24 నాడు జరిపిన ఉగాది ఉత్సవాలు అత్యంత వైభవంగా వందలాదిమంది బంధుమిత్రుల సమీక్షంలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ జ్యోతిష పండితులు వాస్తు నిపుణులు గౌరవ శ్రీ చక్రధరమహంతి నానాజీ పట్నాయక్ కు, బ్రాహ్మణ పురోహితుల సమీక్షం లో కలిష స్వాగతం, మేళ తాళాల తో అత్యంత వైభవంగా, కనుల పండుగగా స్వాగతిస్తూ వారికి గౌరవ సన్మానం, తదుపరి పంచాంగ ఆవిష్కరణ తో పాటు వారి పంచాంగ శ్రవణం అద్భుతంగా అందరికీ ఆకట్టుకుంది.

విచ్చేసిన వారందరికీ "క్రోధి నామ" నూతన సంవత్సర ఉచిత పంచాంగ పంపిణీ, సాంప్రదాయ ఉగాది పచ్చడి, భోజన ప్రసాదం మన "స్వా" గౌరవ అధ్యక్షులు శ్రీ కృష్ణా రావు శిష్టకరణం సమీక్షం లో ఘనంగా నిర్వహించబడినది.

ఈ కార్యక్రమానికి అతిధి గా విచ్చేసిన జ్యోతిష్య శాస్త్ర నిపుణులు డా. మురళీధర్ పట్నాయక్ ప్రసంగం ఆకట్టుకుంది. ఇంతటి గొప్ప విజయానికి సహకరించిన మన "స్వా" కార్యవర్గ నాయకులు శ్రీమతి రమా, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, శంకర్ పట్నాయక్, పార్వతీశం, నరేష్ పట్నాయక్, చందు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, హరిగోపాల్, పార్థసారథి, సుమన్, నవీన్ ప్రకాష్ రావు, మాధురి, హరీష్, పారిజాత, శ్రీమతి పద్మ తో పాటు సభ్యులందరికి ధన్యవాదములు తెలియచేసిన శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు – ఏప్రిల్ 2024

1) 02-04-2024 నాడు విజయనగరం పట్టణంలో విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌ. శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి.



ఈ కార్యక్రమంలో జిల్లా శిష్టకరణ సంఘ అధ్యక్షులు ఎం.పీ గౌరీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రేగ సురేష్, ఉపాధ్యక్షులు ప్రభాత్ కుమార్, కూరాడ సంగీత, సభ్యులు, పట్టణ అధ్యక్షులు సంజీవరావు పట్నాయక్, శ్రీనివాసరావు, ఆరికతోట తిరుపతి రావు, సింగుమహంతి మురళీ భగవాన్, సంఘ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

2) తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శిష్టకరణ కుటుంబాల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు శ్రీ భరత్, శ్రీ పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వివిధ శిష్టకరణ సాధికార సమితి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజారామ్, శ్రీ ఎల్.సి దువ్వారపు రామారావు, విశాఖ జిల్లా కన్వీనర్ శ్రీ బలివాడ సత్యారావు, రాష్ట్ర కమిటీ మెంబర్ బాసంగి తిరుపతిరావు, విశాఖ జిల్లా బి.సి అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, గాజువాక కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాసరావు పాల్గొని శిష్టకరణాలను బి.సి-ఏ లో చేర్చాలని, ఓబీసీ కోసం కేంద్రంతో మాట్లాడి మాకు న్యాయం చేయాలని, అలాగే ఎక్కువ సంఖ్యలో శిష్టకరణం జనాభా ఉన్న గాజువాక లాంటి ఏరియాల్లో కమ్యూనిటి భవనం ఏర్పాటు చేయాలని కోరారు. సర్వశ్రీ నాగుమంత్రి వెంకటేశ్వర రావు, కరకవలస గౌరీ ప్రసాదరావు, మణిపాత్రుని సత్యనారాయణ, ముంగండ సుబ్రమణ్యప్రసాద్, సిహెచ్.కవిత, సాలూరు మోహనరావు, ఎ. తిలక్ పట్నాయక్, పి. ఫణీంద్ర, బెహరా రాధాకుమారి, బలివాడ హరిబాబు, కూరాడ పావని, గొడబ ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.



3) కోటబొమ్మాళి టీడీపీ కార్యాలయంలో ప్రియతమ నాయకుడు శ్రీ అచ్చెన్నాయుడు గారికి మద్దతు తెలిపిన శ్రీ రాజేష్ కుమార్ బెహరా.



4) వై.సి.పి జోనల్ సమావేశానికి హాజరైన శ్రీమతి అనూష పట్నాయక్, శ్రీ ఎస్.ఎన్.కె. మహంతి పట్నాయక్.



5) 21-4-2024 మరియు 22-4-2024 తేదీలలో "మేము సిద్ధం" బస్సు యాత్రలో శ్రీ మంత్రి రాజశేఖర్ గారు వైజాగ్ పర్యటనలో శ్రీ జగన్మోహన్ రెడ్డి గారిని కలిశారు.



6) భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంట శ్రీనివాసరావు నివాసంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిసిన విశాఖ జిల్ల కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలంలో గంభీరం పంచాయతీ నుండి ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన శ్రీమతి యేలూరి ధర్మావతి, గంటా శ్రీనివాసరావు సమక్షంలో మాట్లాడి వారి యొక్క నామినేషన్ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు సమక్షంలో భీమిలి ఆర్డీఓ ఆఫీస్ లో వారి నామినేషన్ ఆమె తీసివేయడం జరిగింది.





7) 24-4-2024 న శ్రీ ఎన్. గజపతి రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్, బిజేపీ, టీడీపీ, జనసేన కూటమి మీటింగు కు, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, మన శిష్టకరణాలు డి.యస్.వి గోపీ, కూరాడపావని, గజపతి, హాజరయారు. మొత్తం సుమారు వందమంది హాజరయారు.



8) ఉత్తర నియోజక వర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కే.కే రాజు సంఘీ భావం తెలుపుతూ, వారికి మద్దతుగా, విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ ఆఫీస్ (బాలయ్య శాస్త్రి నగర్, 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ మీదుగా) వద్ద 30-04-2024 మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేసుకుందామని తాటిచెట్లపాలెం, కంచరపాలెం శిష్టకరణ సంఘపెద్దలు నిర్ణయించారు.



9) 30-4-2024 నాడు విశాఖ గాజువాకలో జరిగిన శిష్టకరణ ఆత్మీయ సభకు వైయస్సార్సిపి అభ్యర్థి శ్రీ గుడివాడ అమర్ నాథ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మన శిష్టకరణ నాయకులు అతనికి సన్మానించేశారు. 350 మందికి పైగా హాజరయిన ఈ సభ జయప్రదమైంది.



10) ఆనందపురం మండలం భీమిలి నియోజక వర్గం లో వెల్లంకి గ్రామంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గారు, విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి భరత్ గారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులతో మాట్లాడుతున్న బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి ప్రసాదరావు పట్నాయక్.



11) రాజాం నియోజక వర్గం తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కొండ్రు మురళీ మోహన్ గారిని రాజాం శిష్టకరణ సభ్యులు కొంతమంది ఆయనని కలిసి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్వ శ్రీ వంతరాం కోటి, అల్లెన మురళీకృష్ణ, కరకవలస కొండలరావు, (లాయర్) ఎ.పి.శ్రీను, వండ్రంగి తిరుమలరావు, బలివాడ షణ్ముఖ పట్నాయక్, కొట్టు శంకరరావు, కరకవలస పాండురంగ, బలివాడ ప్రసాదరావు, బలివాడ సుదర్శనరావు, గురవాం పక్కి నరసింహమూర్తి గారి అబ్బాయి చిన్ని మొదలగు వారు పాల్గొనడమైనది.



12) విజయనగరం అయ్యన్న పేట జంక్షన్ వద్దనున్న సుందరయ్య కోలనీలో కూటమి తరుపున విస్తృత ప్రచారం చేస్తున్న శ్రీ త్యాడ రామకృష్ణారావు (బాలు).



13) భీమిలి వైకాపా అభ్యర్థి శ్రీ అవంతి శ్రీనివాసరావు కలిసి శాలువాతో సత్కరించిన శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మరియు శ్రీ చంద్రమౌళి ఆరికతోట.



14) 07-04-2024 నాడు శ్రీకాకుళంలో, గౌరవ మంత్రివర్యులు శ్రీ ధర్మానప్రసాదరావుగారు, శ్రీయం వి పద్మావతిగారు మరియు యం పీ అభ్యర్థి శ్రీ పేడాడ తిలక్ గారు ముఖ్యఅతిథులుగా శ్రీ డబ్బీరు శ్రీనివాసరావుగారి ఆధ్వర్యంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారితో సహా ఎక్కువమంది శిష్టకరణాలు హాజరయారు.



*సంకలనం-జె. వి. చంద్రబాబు*

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## కూర్మన్నపాలెం అసోసియేషన్ సమావేశం

బీసీ సాధనలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమని ప్రముఖ సినీ డైరెక్టర్ శ్రీ దుగ్గివలస దివాకర్ పట్నాయక్ అన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతమామిడి తోట కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే మనకు ఓబీసీ అమలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతన్న కార్యక్రమాలు ఇతర సంఘాలకు ఆదర్శనీయమన్నారు. ముఖ్యంగా విద్యా,వైద్యం, పేదవారికి సహాయం చేయటంతో చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేనిదన్నారు. రాష్ట్ర స్థాయిలో శిష్ఠరణాలు మంచి స్తాయిలో ఉన్నారని, వీరు మ నసభ్యుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఐక్యంగ ఉండటంతోనే మన హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు.

కార్యదర్శి శ్రీ డి. సత్యారావు మాట్లాడుతూ మన అంతిమ లక్ష్యం ఓబీసీ సాధనతో పాటు మంచి ప్రగతిలోకి రావాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. అధ్యక్షుడు పీ.ఎస్.వీ.ఎన్ గోపాల్ మాట్లాడుతూ సంఘం సభ్యుల సహాకారంతో భవిష్యత్‌లో మరిన్నికార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం సినీరంగంలో చేసిన సేవలకు గాను దివాకర్, రత్నమాల దంపతులను సత్కరించారు.

కార్యక్రమంలో ప్రతినిధులు సర్వశ్రీ ఉర్లం ప్రసాదరావు, ఎం.పీ. జనార్ధన్, కె. రవీంద్ర, ఎం. శివాజీపట్నాయక్, గర్భం నాగేశ్వరరావు, డి. గురునాధరావు, జె. రమేష్, ఎస్. కిషోర్, బలివాడ బుచ్చిబాబు, జె.ఎస్.ఆర్. బాబు పట్నాయక్ పాల్గొన్నారు.



## “ఓటు-మార్పుకు తొలి అడుగు“ కరపత్రాలు పంపిణీ

మురళినగర్ వాకర్స్ ఇంటర్నేషనల్ పార్కు, మరియు స్కేటింగ్ పార్క్, మురళినగర్ రామాలయం వీదిలో ఇక్కడ ఓటు హక్కు వున్న అందరి దగ్గరకు వెళ్లి ప్రతి ఒక్కరు ఓటు వినియోగించు కోవాలని, నార్త్, తూర్పు నియోజకవర్గాలకు వెళ్లి అవగాహన కల్పించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రెండో జోన్ కమిషనర్ శైలజ పంపిన వెయ్యి కరపత్రాలను శ్రీమతి కీర్తి పట్నాయక్ పర్యవేక్షణలో పంపిణీ చేశారు.





## మార్నింగ్ రాగా డిజిటల్ డైలీ

శ్రీకాకుళం వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖ జర్నలిస్టు, పత్రికాధిపతి అయిన శ్రీ శంభుమహంతి రత్నకిశోర్ గారి ప్రచురణలో, సంపాదకత్వంలో మార్నింగ్ రాగా అనే డిజిటల్ డైలీ 2022 సం.నుండి వెలువడుతోంది.చక్కని వార్తాకథనాలతో పాఠకులను, ప్రకటనకర్తలను ఆకట్టుకుంటోంది.

ఈ డిజిటల్ డైలీ ఆర్కైవ్స్ ఈ బ్లాగ్ లో లభిస్తాయి:

https://ratnam2485.blogspot.com/


మార్నింగ్‌రాగా
DIGITAL DAILY
ఉచితం
AVOPA
అన్న మడతెడితే మాస్
VEDIC MATHEMATICS
ABACUS
ACADEMIC MATHEMATICS

## కంచరపాలెం సంఘం పంచాంగ శ్రవణ కార్యక్రమం



తేది 09.04.2024 ఆదివారం, మురళీ నగర్ డిమో క్లాసెస్ లో విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం, నూతన సంవత్సర పంచాంగం ప్రముఖ వేదాంత జ్యోతిష్యులు, పంచాంగ శ్రవణ ప్రధాత శ్రీ అడబాల సత్యనారాయణ చే పంచాంగ శ్రవణం మరియు పంచాంగ ఆవిష్కరణ జరిగింది.

టీటీడీ దేవస్థాన సిద్ధాంతి తంగిరాల వారిచే గణించబడిన గంటల పంచాంగం ఆవిష్కరణ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పంచాంగ కర్తగా ఆడబాల సత్యనారాయణ గారి పంచాంగ శ్రవణం అక్కడికి వచ్చిన బంధువులకి మంత్రముగ్ధుల్ని చేసింది.

శ్రీ సత్యనారాయణ మెడిటేషన్ పై కూడా పట్టు సాధించి నలుగురికి ఆరోగ్య సమస్యలపై చిట్కాలు తెలియజేసారు. పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు బంధువులు, VSSS KCP కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పంచాంగం ఆవిష్కరించి అక్కడికి విచ్చేసిన బంధువులు అందరికీ పంచాంగం పంపిణీ చేసి షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడి, స్వీకరించి అనంతరం, శ్రీ సత్యనారాయణకు సంఘం నాయకులు శ్రీ పి.ఎన్ మూర్తి పట్నాయక్ గౌరవ సత్కారం అందించి గౌరవించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ పి.ఎన్ మూర్తి పట్నాయక్, శ్రీ బలివాడ అప్పల నరసయ్య, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ వి.టి.వి పట్నాయక్, శ్రీ పి శివాజీ పట్నాయక్, శ్రీ ఎస్ మోహన్ రావు, శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి ఒప్పంగి రమామని, శ్రీమతి పి సంధ్య, శ్రీ వి శ్రీధర్, శ్రీ బి శ్రీరామ్ మూర్తి, శ్రీ కె రామకృష్ణ, శ్రీమతి ఏం శర్వాణి, శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొనగా, ముఖ్య నాయుకులుగా మన సంఘం స్పెషల్ ఇన్వైటి గా శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ సన్ మూర్తి, డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు హాజరవగా, ఆతిథ్య అతిధులుగా సర్వశ్రీ జి సూర్యనారాయణ, ఆర్ తేశపతి రావు, డి వెంకటేశం, డి రామచంద్ర రావు, పి రామం, ఎం శోభాపతిరావు, పొట్నూరు ఫణీంద్ర, బి. సత్యేంద్రపతి రావు, ఏ సత్యనారాయణ, భాను, ఎం సత్య రావుతదితర బందు వర్గంతో పాటుఇతర బంధువులు అదిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయపథం వైపు నడిపించారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉగాది వేడుక

చైత్ర శుద్ధ పాఢ్యమి మంగళవారం ఏప్రిల్ 9 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉగాది వేడుకలకు సర్వం సిద్ధమైంది.

పగలంతా భగభగ మండే భానుడు మెల్లగా సాయంసంధ్యలోకి జాలువారుతున్న తరుణంలో ఆహూతులు ఒక్కొరొక్కరుగా వచ్చి ఆశీనులు కావడం ప్రారంభమైంది.

ముఖ్య అతిధిగా శ్రీ మంత్రి రాజశేఖర్ విచ్చేయగా సాహిత్య అతిధిగా శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ రావుకొలువు దీరారు.

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన అనంతరం పండిత పురోహితులు పంచాంగ శ్రవణం తో ప్రారంభమైంది. శ్రీ క్రోధి నామ సంవత్సర విశేషాలను సవివరంగా వివరించిన పిమ్మట, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న నూతన పంచాంగ ఆవిష్కరణ, ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ మంత్రి రాజశేఖర్ చేతుల మీదుగా జరిపించి ఆహూతులందరికీ పంచాంగం పంపిణీ చేయడం జరిగింది.

అనంతరం ప్రారంభమైంది అసలైన ఘట్టం.

సాహిత్య రంగంలో సహజ కవి గా గుర్తింపు పొందిన సంఘ సేవకులు శ్రీ డబ్బీరు శ్రీకాంత్ ని, ప్రముఖ ఉపాధ్యాయురాలు విద్యాబోధనలో నూతన వరవడులు సృష్టించి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అత్యున్నత అవార్డును అందుకున్న మన కవి కోకిల డా. మురహరిరావు ఉమాగాంధీని, తెలుగు హిందీ సహా ఐదు భాషల్లో అనర్గళంగా సినీ గేయాలను అసలు గాయకులను మైమరపించేలా గానం చేయడమే కాకుండా తనలోని నటనా కౌశలానికి పరాకాష్టగా అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర



ఆధారంగా ఓ చిత్రాన్ని నిర్మించి అతి త్వరలోనే వెండితెరపై వెలిగే మన నటకిశోరం శ్రీ రేగులవలస వీర వెంకట సత్యనారాయణ (RVV) ని ఘనంగా సత్కరించి గౌరవించి తన కళాభిలాషను కళాసేవను నిరూపించుకుంది ఈరోజు సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్. సత్కారంపొందిన మన మాణిక్యాలు వారిశైలిలో కృతజ్ఞతలు అందజేసారు.

ముఖ్య అతిధి శ్రీ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, ఈరోజు ఏ కారణంతోనైనా రాలేక పోయినట్లైతే ఓ గొప్ప కార్యక్రమంలో పాల్గొన్న అవకాశం కోల్పోయేవాడినంటూ, సత్కారం పొందిన వారు సామాన్యులు కారని అభివర్ణిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు కేవలం సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ మాత్రమే చేయగలరని, ఆహూతుల కరతాళ ధ్వనుల మధ్య ఉద్ఘాటించారు. ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ కార్యవర్గానికి అభినందనలు తెలియజేసారు.

కన్వీనర్ శ్రీ సాలూరు మోహనరావు వందన సమర్పణ చేస్తూ ఇంత గొప్ప కార్యక్రమం సంఘ కార్యవర్గ సమిష్టి కృషిగా అభివర్ణించారు

కోశాధికారి శ్రీ చౌదరి రమేష్, కార్యదర్శి శ్రీ ఆర్.వి. రవికుమార్ వేదిక పై సహాయకులు గా సేవలందించగా, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బలివాడ గోపీనాధ్, సహ కోశాధికారి శ్రీ సదాశివుని శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ గార్లు పర్యవేక్షించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ భాసూరు కిషోర్ సమాచార విధులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గౌరవ సలహాదారులు శ్రీ కుప్పిలి కరుణ కుమార్, సహ అధ్యక్షులు శ్రీ గుమ్మ గాంధీ కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీ మండవకురిటి ప్రసాద రావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ కరకవలస సూర్య ప్రకాశ రావు, శ్రీ బలివాడ సుందరేశ్వర రావు, శ్రీమతి సాలూరు అరుంధతి, కార్యవర్గ సభ్యులు శ్రీ వాడాడ శ్రీనివాస్ పాత్రో, శ్రీ ఎల్లుమహంతి శ్రీనివాస చిరంజీవి పాత్రుడు మరియు శ్రీమతి సదాశివుని వసుంధర పాల్గొన్నారు.

శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్ మరియు శ్రీ ఆర్.వి.వి సత్యన్నారాయణ ఒకరిని మించి మరొకరు అన్నట్టుగా వారి సుమధుర గాన మాధుర్యంతో ఆహూతులను పరవశింపజేసారు.

## కూర్మన్నపాలెం అసోసియేషన్ ఉగాధి వేడుకలు

కూర్మన్నపాలెం శిష్టరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు అత్యంత వైభవంగ జరిగాయి. తెలుగు వారి తొలి పండుగ ఉగాది ఉత్సవాలు, ఉగాది పచ్చడి పంచి, ఆనందోత్సాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం పేదలకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. క్రోధినామ సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.





అసోసియేషన్ కార్యదర్శి శ్రీ డి.సత్యారావు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీ పి.ఎస్ వి ఎన్. గోపాల్ ప్రతినిధులు సర్వశ్రీ ఉర్లం ప్రసాద్, కె.రవీంద్ర, గురునాధం, పి.వి నగేష్, శివాజీ పట్నాయక్, బలివాడ బుచ్చిబాబు, పి.వి.ఎన్. మూర్తి, సాయికృష్ణ, శ్రీధర్, మౌళి, పార్వతీశం, ప్రమీల, నిర్మల, శ్రీదేవి పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగుల సంఘం ఉగాది వేడుకలు

రైల్వే, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉగాది వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి.





# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శిష్టకరణం యువత మరియు ఫౌండేషన్ ఉగాది వేడుకలు



గత నాలుగేళ్లగా శిష్టకరణం యువత ఎప్పుడూ జరుపుతున్న ఉగాది వేడుకలు వలె ఈ సంవత్సరం కూడా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం 9 నుంచి 1 గంట వరకు శ్రీ సాయినాథ్ కళా సమితి వారి ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య పోటీలు జరిగాయి. 1 గంట నుంచి 2 గంటల వరకు భోజనం విరామం, అనంతరం సన్మాన కార్యక్రమం జరిగాయి. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల ప్రతినిధులుగా కరణం నాయకులకు, శిష్టకరణం ఫౌండేషన్ ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులకు సన్మాన కార్యక్రమాలు జరిగాయి. మన కుటుంబ సభ్యులు మా ఆహ్వానం మన్నించి విచ్చేశారు.

శ్రీ బి.ఆర్.ఎం పాత్రో, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీ సదాశివుని బాబురావు, శ్రీ గండ్రేటి వెంకట శ్రీనివాసరావు, శ్రీ ఎన్ నారాయణరావు, శ్రీ అవిలాల శ్రీధర్, శ్రీ కరణం నిరంజన్ బాబు, శ్రీ కరణం ఏడుకొండలు, శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి డబ్బిరు గాయత్రి, శ్రీ డబ్బిరు సత్య ప్రసాద్, శ్రీ వాసుదేవ్ మాస్టర్, శ్రీ ప్రదీప్ మాస్టర్, మా ఆహ్వానం మన్నించి విచ్చేసిన మా కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు.

- సురేష్ కుమార్, మరడాము రవికాంత్, పక్కి అరుణ్ సాయి పట్నాయక్,

శిష్టకరణం యువత మరియు శిష్టకరణం ఫౌండేషన్ కుటుంబ సభ్యులు.

## సోంపేట సంఘం కార్యవర్గ సమావేశం

7-4-2024 ఆదివారంనాడు సోంపేటలోని స్థానిక యస్.కె.యస్ స్కూలు ఆవరణలో సోంపేట శిష్టకరణ సంఘం వారి కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీ వాడాడ నెహ్రు, ప్రధాన కార్యదర్శి శ్రీ బెహరా వేణుగోపాల్, కోశాధికారి శ్రీ పక్కి చంద్రశేఖరు, శ్రీ శ్రీనివాస భాస్కర్, శ్రీ జగదీష్, శ్రీ వెంకటరమణ మూర్తి, శ్రీ భగవతి రావు తదితరులు హాజరయ్యారు.

సంఘం బలోపేతం చేయడానికి మండలంలో గల సభ్యులు అందరూ సమావేశంలో హాజరు అయ్యేలా వ్యక్తిగతం గా ఆహ్వానించాలని నిర్ణయం.

ప్రతి నెల మొదటి ఆదివారం సమావేశం నిర్వహణ.



తదుపరి సమావేశంలో ప్రక్క మండలాలు కంచిలి, కవిటి మండల బంధువులు కూడా పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించాలి అనే ఆలోచనలతో చర్చ జరిగింది.

శిష్టకరణ సంఘం స్వంత స్థలంలో కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం ప్రయత్నాలు సాగించాలని నిర్ణయించడం జరిగినది.

## శిష్టకరణ ప్రముఖులను కలిసిన కరణ ప్రతినిధులు

1) కరణం శిష్టకరణం ఐక్యవేదిక కన్వీనర్ శ్రీ బి.ఆర్.ఎం పాత్రో, ఆంధ్ర ప్రదేశ్ కరణం అభ్యుదయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ తాండవ మూర్తి గార్ల ఆదేశానుసారం అఖిల భారత శిష్టకరణం అధ్యక్షులు శ్రీ కె.ఎల్.బెనర్జీ, మరియు శ్రీ ఎస్.ఎన్.కె.మహంతి ని వారి స్వగృహమునందు ఆత్మీయంగా కలసి, కరణం శిష్టకరణం ఐక్యత చాటిన కరణం శిష్టకరణం ఐక్యవేదిక కోకన్వీనర్ శ్రీ అవిలాల శ్రీధర్, ఆంధ్ర ప్రదేశ్ కరణం అభ్యుదయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కరణం నిరంజన్ బాబు, కోశాధికారి శ్రీ కరణం ఏడుకొండలు. ఈ సమావేశంలో అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ రాయలసీమలోని కరణాలను శిష్టకరణాలుగా గుర్తించాలని వారి స్థితిగతులను, పరిస్థితులను పెద్దలకు వివరించారు. దీనికి అనుగుణంగా పెద్దలు మహంతి గారు మరియు బెనర్జీ గారు స్పందిస్తూ వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. కరణం శిష్టకరణం ఒక్క వేదికపై నడిచేందుకు తమ వంతు కృషి చేస్తామని, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం పెద్దలు మహంతి గారిని మరియు బెనర్జీ గారిని దుశ్శాలువతో సన్మానించి ఉగాది శుభకాంక్షలు తెలిపారు.



2) శిష్టకరణం యువత మరియు శిష్టకరణం ఫౌండేషన్ ఉగాది వేడుకలలో వారి ఆహ్వానం మేరకు తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల ప్రతినిధులుగా వచ్చిన శ్రీ ఏడుకొండలు, శ్రీ నిరంజన్ లకు సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో శ్రీ బి.ఆర్.ఎం పాత్రో, శ్రీమతి కూరాడ పావణి, శ్రీ మన్యం బాబు రావు, కంచర పాలెం శిష్టకరణం సంఘం నాయకులు, కరణం శిష్టకరణం ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు శ్రీ బలివాడ హరిబాబు, శిష్టకరణం యువత, శిష్టకరణం ఫౌండేషన్ అధ్యక్షులు మానాపురం సురేష్

## ఆకాశవాణి లో శ్రీ శేఖరమంత్రి




మన శిష్టకరణసాహితీవేత్త, విశాఖపట్నానికి చెందిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ ఇటీవల 29-4-2024 ఉదయం 7:15 గం.కు ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం మరియు FM 102 లలో ఉదయ సమీరాలు కార్యక్రమంలో. కవితలు ప్రసారం జరిగింది. వారి చక్కని కవితలను ఆకాశవాణి ద్వారా శ్రోతలందరికి వినిపించి మన్ననలు పొందారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డా. కనకరాజు నగదు పురస్కారం

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా 10వ తరగతి, ఇంటర్ లో 90% కంటే ఎక్కువ వచ్చిన శిష్టకరణ విద్యార్థుల కు వారికి నగదు బహుమతి కొరకు డాక్టర్ అరికతోట కనకరాజు ప్రకటించారు. మీరు ఈ క్రింది విద్యార్థి వివరాలను అతని వాట్సప్ నంబర్ 9440857230 పంపవచ్చు:

విద్యార్థి పేరు:

తండ్రి పేరు:

గ్రూపు (ఇంటర్)

మొత్తం మార్కులు :

పర్సంటేజ్:

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## చిల్డ్రన్ హాస్పిటల్ & డయాగ్నసిస్ సెంటర్ ప్రారంభం

27-4-2024 నాడు శ్రీకాకుళం పట్టణం లోని మెడికవర్ హాస్పిటల్స్ ఎదురుగా కొత్తగా నిర్మించిన మల్టీస్పెషాలిటీ పిల్లల హాస్పిటల్, లిటిల్ మాస్టర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం, అతిథులు, ఆహూతులు, బంధువుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ ప్రాంతానికి సుపరిచితులయిన విద్యాసంస్థల వ్యవస్థాపకులైన కీ.శే. ఏ.వి జగన్నాధరావు పట్నాయక్ గారి అల్లుడు డా. ఆమిటి అన్వేష్ మరియు అమ్మాయి డా. ఏ.వి.యస్.యస్ స్వాతివాసంతి ఆధ్వర్యంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో, హంగులతో నిర్మించిన ఈ హాస్పిటల్ ఈ ప్రాంతానికే గర్వకారణం. ఈ కార్యక్రమానికి మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి యమ్.వి పద్మావతి, డా. కృష్ణమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ నందిగాం శ్రీనివాసరావు, శ్రీమతి కూరాడ పావని , శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ వాండ్రంగి వెంకటేష్, ఏపి శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ తదితరులు హాజరయారు.

శ్రీమతి ఆగూరు లీలాకుమారి మరియు శ్రీ ఏ.వి.యస్.యస్ కృష్ణార్జున సమక్షంలో ప్రథమపూజలు, ప్రారంభోత్సవం జరిగినది. అశేష బంధుమిత్రుల రాకతో ఈ కార్యక్రమం జయప్రదంగా జరిగినది.

వీరికి అభినందనలు .






## కో-ఆప్షన్ మెంబర్ గా బెహరా భాస్కరరావు రాజీనామా



జీ.వి.ఎం.సీ కో-ఆప్షన్ సభ్యుడిగా పనిచేస్తున్న బెహరా భాస్కరరావు పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని నగర మేయర్ హరి వెంకట కుమారికి అందజేశారు. అనారోగ్యం కారణంగా విధులు సరిగా నిర్వహించడం లేదన్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తన కో-ఆప్షన్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజీనామా పత్రంలో బెహరా భాస్కరరావు పేర్కొన్నారు.

## గజపతినగరం శాఖ శ్రీ రామ నవమి ఉత్సవం



విజయనగరం జిల్లా గజపతినగరంలో శ్రీ సాయి మందిర్ శిష్టకరణ శాఖ వారు నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణం వెయ్యి మంది భక్తజన సందోహం మధ్య అత్యంత వైభోవపేతంగా జరిగింది. భక్తజన సహాయ సహకారాలతో శ్రీ పాల్తేరు వారి కళ్యాణ మండపంలో 1200 మందికి కమిటీ విందు భోజనం కూడా అందించింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, శ్రీ పి మోహన్ రావు, శ్రీ బి ప్రసాద్ రావు, శ్రీ బి నాగభూషణరావు, శ్రీ రేగ సురేష్, శ్రీ బి సుధాకర్ పట్నాయక్, శ్రీ దామోదర్ రావు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## స్కై వారి ప్రతిభ పురస్కారాలు

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ 10వ తరగతి పరీక్ష రిజల్ట్స్ వచ్చాయి. ముందుగా అందరికీ అభినందనలు. టెన్త్ క్లాస్ లో మంచి మార్కులు వచ్చిన ప్రతి విద్యార్థి తమ వివరాలను మాకు పంపించండి. ప్రతిభ పురస్కారాన్ని అందుకోండి.

విద్యార్థి వివరాలను క్రింది ఫార్మెట్లో పంపించండి:

- Student name
- Father, mother names
- Marks
- Address
- Phone number

- ఎం.ఎస్.కె., వీరబాబు, రవికాంత్, రమేష్, మనసావినోద్, నరసింగ్, శ్రీనివాసరావు, గాయత్రి శ్రీదేవి అండ్ టీమ్

## శ్రీ బలివాడ అప్పల నరసయ్య గారి వివాహ పరిచయ వేదిక

శిష్టకరణ వధూవరుల వివరాలు పంపనివారు వెంటనేపంపండి. ఉచితంగా లిస్టులు పంపడం జరుగుతుంది.

శిష్టకరణ వివాహ పరిచయ వేదిక లో అందుకున్న వధూవరుల వివరాలతో కూడా కలిపి, వధూవరుల వివరాలను ఇంకను పంపని శిష్టకరణాల బంధువులు 20-5-2024 లోగా శ్రీ బలివాడ అప్పల నరసయ్యగారి 6300936700 నెంబరుకు పంపితే, అవన్నీ క్రోడీకరించి 31-5-2024 నాడు జరిగే వివాహ పరిచయ వేదికలో కొత్త లిస్టు రిలీజ్ చేయడం జరుగుతుంది.


హాజరు కానివారికి వారి వాట్సాప్ నెంబరు పంపితే లిస్టుల పిడియఫ్ పంపడం జరుగుతుంది. మార్చి 2024 నెల వధూవరుల పిడియఫ్ లిస్టు కావాలంటే వారి మొబైల్ నెంబరుకి ఫోన్ చేస్తే మీకు వాట్సాప్ లో ఉచితంగా పంపించడం జరుగుతుంది.

ఈ ఫ్రీ సర్వీస్ ఉచిత సేవా కార్యక్రమం రెండు నెలలకొకసారి జరుగుతుంది. జనవరి, మార్చి, మే, జూలై, సెప్టెంబరు మరియు నవంబరు నెలలలో జరుగుతుంది. స్వచ్ఛందంగా విరాళాలివ్వాలనుకునే శిష్టకరణాలు వారిఫోన్ నెంబరుకు ఫోన్ పే లేదా గూగుల్ పే లో పంపగలరు. ప్రతి నెలా 5వ తారీఖున జమాఖర్చుల వివరం తెలియజేస్తారు.

వారి 1-4-2024నాటి సమాచార కరపత్రం చూడండి.సందేహాలకు, వివరాలకు అదే నెంబరుకి ఫోన్ చేయండి.

- బలివాడ అప్పలనరసయ్య

మేరేజ్ బ్యూరో, విజయనగరం, 2-4-2024



Balivada Appala Narasayya - President
AISK WELFARE & MARRIAGE INFORMATION BUREAU
& VISAKHA SISTA KARANA SEVASANGAM

1-4-24

Dear Relative

We are requesting to all of our community people to send their matrimonial details of Phone 6300936700 on or before 20-5-24 you will get information on 31-5-24 by 9 am to your whatsapp No. Whatever you details maybe was 1) Poor 2) IInd Marriage 3) Aged 4) Low Education 5) Low Income 6) No Job (tell your other income details) please send. In 2024 Six Marriage Bureau meetings will be conducted in 1) Jan 2) March 3) May 4) July 5) Sep 6) Nov every 2 months you will get marriage information. Don't worry about your marriage. Now a days in very beginning high expectation is not correct.

President : Balivada Appala Narasayya
Free help Service : 63009 36700

ప్రియమైన బంధువర్గానికి 1-4-24

వివాహార్థులు మీ యొక్క వివాహ సమాచారం నా నెం.6300936700కు తే 20-5-24.ది లోపు పంపించవలెను. మీకు తే 31-5-24. ది ఉ॥ 9.00 గం॥లకు మీ వాట్సప్ నెం.కు వివరములు పంపించబడును. మీరు 1) పేదవారైన 2) 2వ పెళ్ళి వారైనా 3) వయస్సు ఎక్కువైన 4) చదువు తక్కువైనా 5) తక్కువ సంపాదన 6) కుటుంబం పోషించుకొనే అవకాశం ఉండి ఉద్యోగం లేకపోయినా (ఉపాధి అవకాశాలు తెలియపర్చాలి. మీరు నిరాశపడకుండా వివరములు పంపించండి. ఎవరికి తగ్గ సంబంధాలు వారికొస్తాయి. మొదటి నుండి తనను ఊహించుకోవడం ప్రస్తుత పరిస్థితులలో సరైనది కాదు. గమనించండి.

ప్రెసిడెంట్ : బలివాడ అప్పలనరసయ్య
ఉచిత సహాయ సేవ సంస్థ :
సెల్ నెం. 63009 36700

# సౌభ్రాతృత్వ పుట - ఒడిశా



## వార్షిక సర్వసభ్య సమావేశం సంబంధించి ఈ.సీ మీటింగ్

ప్రభువు శ్రీ జగన్నాథుని ఆశీస్సులతో ఈసీ సమావేశం 4/4/24న విజయవంతంగా పూర్తయింది.



ఎజిఎంకు సంబంధించి, ఈ క్రింది వాటిపై చర్చించి, నిర్ణయించడం జరిగింది.:

1) సభ్యులందరూ సహకరిస్తూ అందరూ దీనిని వారి స్వంత విధిగా భావించాలి.

2) మే 4న జరగబోయే సమావేశం అఖిల భారత స్థాయిలో జరగబోతోంది కాబట్టి, సన్నిహితులు, బంధుమిత్రులందరికీ అందరూ తెలియజేయాలి.

3) సభ్యులందరూ బాధ్యత తీసుకొని పని చేపట్టాలి. మన గౌరవ అధ్యక్షులు శ్రీ ఆర్ భీమారావు గారు భువనేశ్వర్ కు తిరిగి వచ్చిన తరువాత సభ్యులందరికీ పని కేటాయించడం జరుగుతుంది. తదుపరి సమావేశం శ్రీ భీమారావు గారి నివాసంలో జరుగుతుంది, తేదీని త్వరలో తెలియజేస్తాము.

4) మనది ఒకే కుటుంబం, ఒకరికొకరు తేడా లేదు, పని ఒకే తంతులో జరుగుతుంది.

5) మంచి నాణ్యత మరియు రుచితో రాత్రి డిన్నర్ ఆహారాన్ని వడ్డించాలని మేము నిర్ణయించుకున్నాము.

6) మనకు తక్కువ మంది ఈసీ సభ్యులు ఉన్నప్పటికీ, మనం నిబద్ధతతో కష్టపడితే బంతి విజయ లక్ష్యాన్ని చేరుకుంటుంది.

నమస్కారం,

## ఎస్.కే.ఏ భువనేశ్వర్ ఏ.జీ.ఎం ఆహ్వానం

శిష్టకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిషా వారి వార్షిక సర్వసభ్య సమావేశం 19-5-2024 నాడు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముందుగా అనుకున్నతేదీ 4-5-2024 కాకుండా వాయిదా వేసి 19-5-2024 ఆదివారంనాడు పెడుతున్నారు.

తేదీ: ఆదివారం, 19-05-2024.

సమయం: ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు.

వేదిక: రెడ్ క్రాస్ భవన్ దరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో, భువనేశ్వర్ .

శిష్టకరణ మెగా వివాహ పరిచయ వేదిక కూడా ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమం జయప్రదమవాలని కోరుకుంటున్నాము.



--

SISTAKARAN ASSOCIATION
BHUBANESWAR, ODISHA
[Registered Under Societies Act: 22879/2008-09]
YOU ARE INVITED

Annual General Body Meeting: 19th May 2024
Time: 9AM to 5PM
Venue: The Institution of Engineers India, near Red cross Bhavan

What we arranged for you?

1. Separate two rooms for bride and groom parents for discussions
2. Matrimonial desk arranged
3. For fresh up arranged two guest rooms for matrimonial purpose
4. We Invited members who are running Matrimonial Bureau for discussion
5. We are giving an opportunity for bride and groom parents for introducing their children on the dais
6. We are approaching all parents to submit matrimonial data for your purpose
7. We also arranged Aurvedic doctor for free consultancy
8. We also arranged educational free consultancy
9. We are providing Lunch and Tea
10 We honour you if you utilise the matrimonial desk

SISTAKARAN RELATIVES PLEASE MAKE IT SUCESS

Prof. Dr. Raghupatruni Bhima Rao, President
Jakkuva Chakrapani Patnaik, General Secretary

## వివాహ వేదిక ఆహ్వానం

మా వార్షిక జనరల్ బాడీ మీటింగ్ రోజున 19 మే 2024న ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు శిష్టకరణం మ్యాట్రిమోనియల్ డెస్క్ మరియు ప్రత్యేక గది ఏర్పాటు చేయబడిందని మీకు తెలియ జేయడానికి నేను సంతోషిస్తున్నాను. డయాస్‌లో పిల్లలకు మ్యాట్రిమోనియల్ డేటాను పరిచయం చేయడానికి తల్లిదండ్రులకు అవకాశం ఇవ్వబడుతుంది. ఆసక్తిగల తల్లి దండ్రులు మరియు పిల్లలందరూ చేరి ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయవచ్చు. దయచేసి ఫారమ్‌ను పూరించి, భువనేశ్వర్‌లోని రెడ్ క్రాస్ భవన్‌కి ఎదురుగా ఉన్న ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా వేదికకు రెండు కాపీలను తీసుకురండి.

BR.001.Name:
Date of Birth:
Place of Birth [O]:
Time of Birth [O]:
Surname :
Gotram:
Raasi:
Star :
Padam:
Qualification:
Job Profile:
Designation:
Organisation:
Place of work:
Salary, Rs [O]:
Colour [O]:
Height [O]:
Father name :
Father Contact No:
Father profession [O]:
Mother Name:
Mother contact No [O]:
E mail:

*ప్రొఫెసర్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు అధ్యక్షుడు,*
*శిష్టకరణ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిశా.*



# సౌభ్రాతృత్వ పుట - ఛత్తీస్గఢ్



## ఛత్తీస్గఢ్ అసోసియేషన్ సాహిత్య వాహిని

భారత దేశ, విదేశీ శిష్టకరణ సాహితీ బంధువులందరినీ ఆహ్వానిస్తూ ఛత్తీస్గఢ్ రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో "క్రోధి" నామ సంవత్సర ఉగాది వేడుకలు రాయపూర్ రైల్వే ఇన్స్టిట్యూట్, ఇంజనీరింగ్ కాలనీ, ఖరూన్ విహార్, ఫాఫాడీ లో 21-04-2024 నాడు ఉ. 8.30 గం.ల నుండి రాత్రి 9.30 వరకు రంగరంగ వైభవంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో భాగంగా సాహిత్య వాహిని కార్యక్రమంలో వీడియో ద్వారా ప్రపంచ నలుమూలల నుండి తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ భాషల్లో కవితలను ఆహ్వానించగా 23 మంది శిష్టకరణకవులు పాల్గొన్నారు. వారు పంపిన కవితాపఠనం వీడియోలను ఆహూతులైన అతిథులకు సభావేదిక తెరపై ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్న 23 మంది కవులు గాయకులపేర్లు దిగువతెలిపాము. వీరికి అభినందనలు.

1. డబ్బీరు ప్రభాకర్ (స్వాగత చిరునామా)
2. శేఖరమంత్రి ప్రభాకర్
3. మంత్రి సంధ్యరాజ్
4. GLMR పట్నాయక్
5. పక్కి రాగచంద్రిక
6. పట్నాయికునిరామకృష్ణారావు
7. త్రివేణిరావు
8. టిపిఆర్ పట్నాయక్
9. ఎన్.జగదేశ్వరి
10. సదాశివుని లక్ష్మణరావు
11. రాజేశ్వరి కుప్పిలి
12. బెహరా నాగభూషణ రావు
13. డి. అనురాధ
14. ఉదండ రావు రమణ బాబు
15. జె. విజయ కుమారి
16. డి.వి.ఆర్. మూర్తి (శరత్కవి)
17. డి. రామ సత్య దేవి
18. బలివాడ హరిబాబు
19. సమతా శ్రీనివాస్
20. బి లక్ష్మీ పట్నాయక్
23. డి. సునీతా పట్నాయక్
24. డబ్బిరు ప్రభాకర్ రావు
25. మంత్రి సంధ్యారాజ్ (ధన్యవాదాల ఓటు)

వీడియోలు ఇక్కడ లభిస్తాయి:https://drive.google.com/drive/folders/1lyA3-QHz9ittHzqFfNis5R0WyPnd9j9?usp=drive_link .అలాగే మిగిలిన కార్యక్రమాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లు శ్రీమతి రాజకుమారిపాత్రో గారి సౌజన్యంతో అందజేశారు. అలాగే యూత్ వింగ్ పోటీ విజేతలకు బహుమతులు శ్రీ డబ్బీరుప్రభాకర్ గారి కొడుకు కోడలు సౌజన్యంతో అందజేశారు. వీరికి అభినందనలు.

## ఛత్తీస్గఢ్ శిష్టకరణం అసోసియేషన్ – 'అభ్యుదయం' వేడుకలు



ఏప్రిల్ 21 ఆదివారం నాడు ఛత్తీస్గఢ్ శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో 'అభ్యుదయం' కార్యక్రమం నిర్వహించబడింది. శిష్టకరణం సంఘం యొక్క 'ఉగాది' పండుగ ప్రత్యేక సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ సందర్భంగా సంఘంలోని జాతీయ స్థాయి ప్రతిభావంతులను ముఖ్య అతిథిగా హాజరైన జి.ఎస్ పట్నాయక్ సత్కరించారు. సర్వశ్రీ ధీరేంద్ర పట్నాయక్, జయ పట్నాయక్, దుర్గా పట్నాయక్,



డాక్టర్ వైష్ణవి, యు. జని పట్నాయక్, డాక్టర్ రితూషా రావు, సంధ్యా రాజ్, రాజేశ్వరి పాత్రో, చందన విజయ్ పట్నాయక్‌లకు ప్రత్యేక సన్మానాలు లభించాయి. కార్యక్రమ ప్రత్యేక గాయనిగా డా. అనురాధ పాణిగ్రాహి సభకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా యువత కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రానున్న ఎన్నికల్లో చురుగ్గా సహకరించాలని సూచించారు. వివాహ బంధం కోసం దీక్ష, పెళ్లి పందిరి జరిగింది.

ఈ సందర్భంగా శిష్టకరణం సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## భిలాయ్ లో నాగుమంత్రి మహేశ్వర్ చే రామనవమి ఉత్సవాలు

భిలాయిలో రామనవమి కమిటీ, భిలాయ్ ఎక్స్చేంజ్ యార్డ్ లో శ్రీరామనవమి ఉత్సవాలు శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా జరిగాయి. రోజ 17వ తారీకు శ్రీ రామ నవమి కళ్యాణోత్సవము, 18న ఆంజనేయ పూజ, 19న శ్రీ రామ పట్టాభిషేకం, 24 న నెహ్రు నగర్ నుంచి వచ్చిన కళాకారులచే స్వరలహరి గ్రూపు వారిచే భజన కార్యక్రమాలు గానా కార్యక్రమాలు, ముందు వారికి శిష్టకరణం పేరు మీద మెమెంటోల బహూకరణ జరిగింది. 21న హోమము అన్నదానము కార్యక్రమంతో ఐదు రోజుల్లో పండుగ వాతావరణం ముగిసింది. శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ మూడు లక్షల దాకా వినియోగించి గత 32 సంవత్సరముల నుంచి శ్రీ సీతారామ లక్ష్మణ విగ్రహాల దాతగా, మరియు బ్రాహ్మణ ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నారు.

శ్రీ మహేశ్వర్ కు అభినందనలు.










# సౌభ్రాతృత్వ పుట - కలం స్నేహితులు

## కళింగాంధ్ర కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరణ

4-4-2024 ఆదివారంనాడు శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా గ్రంథాలయం వేదికగా జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో తపస్వీమనోహరం వారి ఆధ్వర్యంలో ప్రచురింపబడిన 'కళింగాంధ్ర కవితాసంకలనం' పుస్తకం ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావుగారు హాజరయారు. ఈ వేమన కవితానిలయం అధ్యక్షులు మహమ్మద్ రఫీ (ఈ వేమన) మరియు తపస్వీమనోహరం సహాయ సంపాదకురాలు శ్రీమతి బలివాడ తేజస్విని వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కవులను సన్మానించారు.

95 మందికవుల కవితలు ఈ సంకలనంలో చోటుచేసుకోగా అందులో మన కలం స్నేహితులు బృందం సభ్యులు 29 మందికి చోటుదక్కడం (సుమారు మూడవవంతు) హర్షణీయం.

ప్రచురణకర్తలు తపస్వీమనోహరం యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు కలం స్నేహితుల బృందం తరపున తెలియజేసుకుంటున్నాను. తపస్వీమనోహరం పత్రికకు మనవారు ఇంకను రెట్టించిన ఉత్సాహంతో కవితలు, కథలు రాసి మెప్పుపొందాలని కోరుకుంటున్నాను.

నాతోకలిపి మొత్తం 29 మంది కవులకు (లిస్టు దిగువతెలిపాను) నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అలాగే గొప్ప సాహితీ సేవచేస్తున్న మన కలంస్నేహితులు వ్యవస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు గారికి, డా. డబ్బీరు గోవిందరావుగారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

కుప్పిలి వెంకటరాజారావు

డా.మురహరిరావు ఉమాగాంధి

కొండదాడి సుగుణాకరరావు(లేటు)

రఘుపాత్రునిసాయిశివ

కుదమతిరుమలరావు

ఉదండ్రావురమణబాబు

అరసాడ సూర్యనారాయణరావు

పట్నాయకునిరామకృష్ణారావు

వాసవికరకవలస

బలివాడ ఆనంద్

బెహరా నాగభూషణరావు

ఆర్ వాసుదేవరావు

జె విజయకుమారి

సదాశివుని లక్ష్మణరావు

బూరవిల్లి రాధికారాణి

వాండ్రంగి సంతోష్ కుమార్

వాడాడ చంద్రశేఖరరావు

డా డబ్బీరు శ్రీకాంత్

కుప్పిలి భీమేశ్వరరావు

టి పి ఆర్ పట్నాయక్

గొడబ లోకమోహనరావు

బలివాడ వేణుగోపాలరావు

బాసంగి సురేష్

కిమ్మి నవీన్ కుమార్

ఢిల్లీశంకర్ పట్నాయక్

డబ్బీరు ప్రభాకర్

పి లక్ష్మణరావు

శేఖరమంత్రి ప్రభాకర్

మానాపురం రాజాచంద్రశేఖర్

- సదాశివుని లక్ష్మణరావు ,విశాఖపట్నం

19-4-2024.






## చిత్ర కవితలు



గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 ఏప్రిల్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*-గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*







# సౌభ్రాతృత్వ పుట - కలం స్నేహితులు

## సాహితీ సేవలో శిష్టకరణాలు – ఏప్రిల్ 2024

1. అఖిల భారత శిష్టకరణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, గజపతినగరం వాస్తవ్యులయిన శ్రీ బెహరా నాగభూషణరావు ని 9-4-2024 నాడు గజపతినగరంలో చైతన్య భారతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల కార్యక్రమంలో నిర్వాహకులు ప్రశంసాపత్రం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.



2. 9-4-2024 శ్రీ మానాపురం రాజాచంద్రశేఖర్ విజయనగరం లో 'వాగ్దేవి సమారాధనమ్' క్రోధినామ సంవత్సర ఉగాది కవిసమ్మేళనంలో, "ప్రకృతి పచ్చదనమే ఉగాది చిరునామా!" అనే కవిత వినిపించి సత్కారం అందుకున్నారు.





3. శ్రీ కుదమ తిరుమలరావుకు ఉగాది వాగ్దేవి విద్యాభారతి బిరుదాంకిత పురస్కారం. రాజాం రచయితల వేదిక సభ్యులు, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావు, ఉగాది వాగ్దేవి విద్యాభారతి బిరుదాంకిత పురస్కారాన్ని స్వీకరించారు. విజయనగరం జై పైడిమాంబ వేద సంస్కృతాంధ్ర సంప్రదాయ పరిరక్షణ సేవా సంఘం "వాగ్దేవి సమారాధనము" ఆధ్వర్యంలో, సంస్థ అధ్యక్షురాలు డా.పెన్నేటి స్వప్న హైందవి అధ్యక్షతన నిర్వహించిన ఉగాది ఉత్సవాల వేదికపై తిరుమలరావుకు, ఈ వాగ్దేవి విద్యాభారతి బిరుదాంకిత పురస్కార సత్కారార్పన జరిగింది. గత ముప్పదైదేండ్లుగా నిరంతరం విద్యార్థుల చదువుల స్థాయిని పెంచేలా బోధిస్తూ, పాఠశాలకు సర్వతోముఖాభివృద్ధిని చేకూర్చుతూ తిరుమలరావు తనదైనశైలిలో కృషి చేస్తున్నందుకు విద్యారంగానికి గాను ఆయనకు వాగ్దేవి విద్యాభారతి బిరుదాంకిత పురస్కార ప్రదానం గావించారు. జిల్లా గురజాడ గ్రంథాలయం మేడపైన క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవ వేదికపై తిరుమలరావు, ఈ గౌరవాన్ని పొందారు. తిరుమలరావును శాలువా, ప్రశంసాపత్రం, పూలమాల జ్ఞాపికలతో సన్మానించి పురస్కార ప్రదానం గావించారు.





4. తెలుగు రచయతల వేదిక శ్రీకాకుళం వారు గ్రాండ్ హోటల్ లో సాహితి చైతన్య కిరణాలు అధ్యక్షుడు భోగెల ఉమామహేశ్వరరావు బ్రహ్మశ్రీ విశ్వామిత్రగా ఏకపాత్రాభినయాలు ప్రదర్శనలు చేశారు. పలువురు వీరిని అభినందించారు. తెలుగు రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని రమణ మూర్తి, కిమ్మి సంతోష్, కరకవలస వాసవి, తదితరులు అభినందనలు తెలిపారు.

5. రాజాం రచయితల వేదిక సభ్యులు కుదమ తిరుమలరావుకు మరో సంస్థ, జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారాన్ని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించుచున్న క్రోధి నామ సంవత్సర ఉగాది వారోత్సవాల్లో తిరుమలరావు, ఈ పురస్కారం పొందారు.



6. విశాఖపట్నం చెందిన సహజ కవి శ్రీ దబ్బీరు శ్రీకాంత్ కుతెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, హైదరాబాద్ వారు 7/4 న జరిగిన అంతర్జాల సమావేశంలో నిర్వహించిన "పాడవే పాడవే ఓ కోయిలా' అంతర్జాల సమావేశంలో సన్మాన పత్రం అందజేశారు



7. ఒకరోజ జాతీయ చర్చాగోష్ఠిలో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఒకరోజ జాతీయ చర్చా గోష్ఠి కార్యక్రమానికి తెలుగు వెలుగు సాహితీవేత్తలు కూడా హాజరయ్యారని సంస్థ జాతియ సలహాదారులు కిలపర్తి దాలినాయుడు (దానామాస్టర్) అన్నారు. ఈ కార్యక్రమానికి ఆచార్య నరసింహారావు, ప్రిన్సిపల్, ఆర్ట్స్& కామర్స్ కళాశాల వారు అధ్యక్షత వహించారు. శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు, శేఖరమంత్రి ప్రభాకరరావు గారు, ఇతరకవులు శ్రీమతి రవణమ్మ (బాలబాట), శ్రీ చిన్నసూరి (ప్రముఖ కవి), తదితర కవులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర విశ్వకళాపరిషత్ వారు ప్రశంసాపత్రాలను కవులకు, కథకులకు అందజేసారు.





8. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, శ్రీ రామనవమి అంతర్జాల కవి సమ్మేళనంలో శ్రీ పట్నాయక్ రామకృష్ణ రావు ( రామాతాత



9. సింగపూర్ తెలుగు సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ వెబినార్ లో పాల్గొని ప్రశంసలు అందుకున్న శరత్కవి డబ్బీరు వెంకట రమణమూర్తి, హైదరాబాద్



10. అమరావతి విశ్వసాహితి, విశాఖపట్నం వారి క్రోధి ఉగాది సత్కారం 11-4-2024 శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్



సంకలనం-

జె. వి చంద్రబాబు

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | లావణ్య |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | వి.వాసుదేవరావు |
| గోత్రం | నాగేశ్వరావు |
| పుట్టిన తేది | 15-Dec-1987 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.PHARM |
| ప్రాధాన్యత | ఉద్యోగం, డిగ్రీ పైన |

| | |
|---|---|
| పేరు | నీలిమ |
| ఇంటిపేరు | మానాపురం |
| తండ్రి పేరు | ఎం.ఉమామహేశ్వరరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 23-Feb-1984 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | ఉద్యోగం, బాగా స్థిరపడిన కుటుంబం, |

| | |
|---|---|
| పేరు | రికితా పట్నాయక్ |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | స్వర్గీయ రాజేంద్రప్రసాద్ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 15-Sep-1995 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి సాఫ్ట్‌వేర్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | భరత్ కుమార్ |
| ఇంటిపేరు | రాజమహంతి |
| తండ్రి పేరు | ఆర్. రమేష్ కుమార్ |
| గోత్రం | కౌసిక్ |
| పుట్టిన తేది | 6-May-1996 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 3" |
| రంగు | |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | ప్రవీణ్ సాయి |
| ఇంటిపేరు | అరికతోట |
| తండ్రి పేరు | ఎ. శ్రీనివాసరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 24-Jan-1993 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి వయాట్రిస్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | M.PHRAM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | చాణక్య పట్నాయక్ |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | VVSSV. ప్రసాదరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 5-Oct-1990 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5'11" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి విశాఖ వ్మ్ కోఆపరేటివ్ BNK |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.COM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | గిరిబాబు |
| ఇంటిపేరు | నందిగామ |
| తండ్రి పేరు | స్వర్గీయ ఎస్.సుందరరావు |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 13-Jul-1985 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి INDOFAB METPRO ENGG. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | DOB-"86-'91 : పాన్ - ఇండియా: డిగ్రీ పైన |

| | |
|---|---|
| పేరు | నిర్మల్ కుమార్ |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | M. దుర్గా ప్రసాద్ రావు |
| గోత్రం | కౌండిల్య |
| పుట్టిన తేది | 29-Jul-1987 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై.లి. ఉద్యోగి సాఫ్ట్‌వేర్ |
| పనిచేసే స్థలం | పూణే |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | DOB- "88-"93 : డిగ్రీ పైన, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# శిష్టకరణ ఉద్యోగార్థులు

ఈ పేజీ శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో.

ఈ పేజీలో కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న శిష్టకరణం అభ్యర్థుల సంక్షిప్త ప్రొఫైల్స్ ఇవ్వడం జరిగింది. శిష్టకరణ పారిశ్రామికవేత్తలు, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్నవారు, లేదా పరిశ్రమలో సహాయం చేయగల పరిచయస్తులు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలున్నచోట మన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.

Harika Palavalasa Id: 1
B.Tech, Electrical, 2023
Fresher with Python and office tools skills

Sriharsha Munagavalasa Id: 3
B.Sc , Computer Sc, 2019
Networking, lan connection,internet troubleshooting,system troubleshooting,

Naveen Kumar Gadagamma Id: 4
B. Com, Commerce, 2020
Fresher with commerce background

Jeeshitha V Id: 5
B.Tech, CSE, 2023
C, Java,Python,JS,HTML,CSS, Database management , MySQL., AI, Web

Srilekha Behara Id: 6
MBA , Finance
SAP Security & GRC; System Operator 8 months

Ramya Gara Id: 7
B.Tech, CSE, 2022
Fresher with SQL, DataBase, Developer

Swaranalatha P Id: 9
B. Com, MBA (HR), MBA, 1999
As teacher 10 yrs. PGD Biz Mgt, PGDCA

Harshavardhan Patnaik Uriti Id: 10
B.Tech , ECE, 2023
Fresher with C, Basics of Java Skills

Chandana Rani Regulavalasa Id: 12
B.Tech , ECE, 2023
SAP MM Associate Consultant and Business Process and Integration of MM

Swetha Lakshmi Nagumantri Id: 13
B.Tech, CSE, 2023
JavaScript, HTML5, CSS3., SQL, OPPS

Dinesh Kumar Patnaik D Id: 14
MBA, 2021
Senior process trainer for new hires

Bhuvana Shanmukha Anajali K Id: 17
B. Tech, CSE, 2024
Student

Pramod Patnaik Id: 19
B. Com / MBA, 2019
Dispatch/Inventory Ops., Executive in Outbound department in FLIPKART

Anuradha Ramadugu Id: 21
Graduate, 2005
14 years exp. in extensive Branch Banking, strategic thinker & team builder.

Baggam Pavan Kumar Id: 22
Diploma , Mechanical, 2012
5 years in Safety, Adv. Dip. In Fire & Safety. Worked POWER MECH, 2x660 mw

Prasanna Teja K Id: 24
B.Sc , Computer Sc, 2019
4 years as Mee Seva Computer Operator

Ramana Murthy Karakavalasa Id: 25
B. Com., 1994
Marketing ; 20 years is Vizag Steel Plant

NagaGayathri Dadhi Rao Id: 26
B. Com., 2014
1 year - Voice Process; 6+ years previously in Banking and Operations.

Swathi Ananthapatnaikuni Id: 27
MCA., 2014
Exp. In backend Java; Software design & dev; Java Web dev. using JSP and Servlets

Prataparao Srinivasa Bhargav Id: 28
B. Tech., IT, 2021
Exp. in Machine Learning (Textract) at AWS; HTML, CSS, BOOTSTRAP

Venkata Siva Balaji Itika Id: 29
MCA., 2022
Well conversant with C, C++, C#, Java and Python

Tarun Kumar Ponnada Id: 30
B.Tech, CSE, 2017
2 yrs in SW Dev; Informatica Power Center 10.5, Wins Cp, Putty, JIIRA, Citrix

Kuppili Sai Adithya Id: 32
B. Sc, MPC, 2014
5.7 yrs (IT, Telecom, Bank), 3 years in Analysis and Telecom billing operations.

Sairaaj Patro Y Id: 33
B. Tech, ECE, 2023
Python, C++ ,SQL , Express.js, MongoDB, REST APIs , MySQL, Matlab

Deepak Kumar Id: 34
B.Tech, CSE, 2023
Data Analytics, Data Visualization, MS-SQL, MS-Power BI,Tableau,Python;

Panchali Akshaya Patnaik Id: 35
B. Tech, ECE, 2024
In B. Tech final year ith AWS AI-ML Virtual Internship

Prasanthi Raghupatruni Id: 36
B. Tech, ECE, 2022
Data science using Python; Big Data, Data Analytics concepts, R- programming.

Cherukuwada Poojitha Rani Id: 37
B.Tech, Civil, 2023
C language and AUTO CAD

Cherukuwada Geetha Bhargavi Id: 38
B. Tech , Mechanical, 2022
CATIA in ANUCET in association with APSSDC, SQL, Python

Bharat Kumar Kagapu Id: 39
B. Sc
12+years experience in the business management and having proven success

Gunuru Satya Venkata Vinay Id: 40
B. Sc, MPC, 2022
Fresher with Chemistry Background

Vappangi Umesh Jayachand Id: 41
B. Tech , Mechanical, 2023
CATIA V5,AutoCAD,Solid Works,Autodesk Fusion 360, Nx CAD, Cero, ANSYS, CNC

Murali Krishna S Id: 42
B. Com.
12 yrs insurance, banking, SBI Life; Role : Operations Senior Associate

Nagumantri L Narasimha Murthy Id: 43
MCA., 2014
Java (J2EE), 1.8 yrs exp. in SAP Hybris implementing E-Commerce application.

Sreelakshmi Uriti Id: 44
B. Tech, EEE, 2018
C#.Net,Web Technologies: ASP.Net, ASP.NET MVC; Microsoft SQL Server

K Sangeeta Patnaik Id: 45
Intermediate, MPC, 2013
MS-Word

Lavanya Naupada Id: 46
B. Tech, IT, 2023
SOC cyber attacks and tools

Kasimahanty Sruti Id: 47
B. Com, MBA (HR), MBA(HR), 2023
Fresher 2023 passout

Soma Harish Id: 48
B. Sc, MBA, MBA, 2021
Hands on knowledge of UI Tools HTML-4 & 5, CSS-2 &3, Javascript, JQuery, AJAX,

B Jai Kishore Id: 49
B. Tech, IT, 2024
C, HTML, CSS, Python, Java(Basics)

Beram Onija Sri Durga Shravani Id: 50
B. Tech, IT, 202
Java,C Programming,C++ Programming,HTML

Baggam Id: 51
B. Tech, ECE, 2023
Basics in C, Python, HTML,Salesforce Admin and Manual Testing.

Durga Prasad Palivela Id: 52
MCA., 2003
12+Yrs. Exp in Testing, incl. 10+ years in manual testing Client/Server & Web Apps.

B Sai Sampath Id: 53
B.Tech, CSE, 2022
Certified in core java/J2ee & Oracle database (Sql,PLsql)

Monica Sravanthi B Id: 54
B.Tech, CSE, 2021
HTML, Java, Python programming

Dinesh Pedapenki Id: 55
B.Tech, ECE, 2023
Languages : C++, Python, Java Web Languages: HTML, CSS Database :

Vijaya Bhargavi Khandavalli Id: 56
MCA., 2023
Python with DSA, HTML&CSS, JavaScript, Angularjs, SQL

Karakavalasa Apoorva Sai Id: 57
B. Sc, CSE, 2023
Knowledge in Power BI and statistics and SQL

Manasa Rupamani Y Id: 58
B.Tech, ECE, 2015
3.5 yrs as "Jr. Engineer" Skills : C programming, Embedded C,M S Office

Valliswari Behara Id: 59
B. Sc, MPC, 2022
Core Java, OOPS, SQL, Python, JavaSript, HTML5, CSS3

సంభావ్య ఉద్యోగ ప్రదాతలు ఇక్కడ సంప్రదించవచ్చు: srinivaskasimahanthi@gmail.com లేదా 99594 73187.

అభ్యర్థులు తమ బయోడేటాను ఇక్కడ ఈమెయిల్ చేయవచ్చు: swajobmela@gmail.com.

## ప్రతిభాస్థలి

### టీనేజర్ మిస్ అరహా చిత్రలేఖనాలు



ముంబైకి చెందిన అరహా యాక్రిలిక్ షీట్లపై చేసిన తనకు ఇష్టమైన మ్యూజిక్ బ్యాండ్ కళాకారుల చిత్రలేఖనాలులేఖ బృందం దృష్టికి వచ్చింది. ఈ టీనేజర్ శ్రీమతి వత్సల రావు కుమార్తె మరియు వైజాగ్ కు చెందిన శ్రీమతి ఉమ మరియు శ్రీ కుప్పిలి రాజా రామ్ మోహన్ రావు గారి మనవరాలు.





## భువన కరణం

### స్వర్గీయ శ్రీ ప్రహ్లాద్ పట్నాయక్
### ఒక కూతురు నెమరువేసుకున్న తండ్రి జ్ఞాపకాలు



ఆయన మా అందరికీ, తోబుట్టువులకు మాత్రమే కాదు, మిత్రుడు, తత్వవేత్త, మార్గదర్శి కూడా. ఒక అభిమాన తండ్రిగానే కాకుండా, అతను కుటుంబంలో శ్రద్ధగల మరియు ఆప్యాయత కలిగిన భర్త, కుమారుడు, సోదరుడు, మేనల్లుడు, మామ, బావమరిది మరియు అల్లుడు. కుటుంబ పరిధికి అతీతంగా, నిస్సందేహంగా, అతను నాకు తెలిసిన సంపూర్ణ మరియు నిష్ణాతుడైన మనిషి యొక్క అంతిమ నమూనా.

1926 డిసెంబరులో బెర్హంపూర్ కు చెందిన కీ.శే. శ్రీ కృష్ణమూర్తి పట్నాయక్, తన కచ్చితత్వంతో మరియు గణితం బోధించడంలో నైపుణ్యంతో ఉన్నత ఖ్యాతి మరియు ప్రజాదరణ కలిగిన ప్రధానోపాధ్యాయులు, మరియు అసాధారణమైన కామన్ సెన్స్ కలిగిన తెలివైన గృహిణి కీ.శే. శ్రీమతి సత్యవతి పట్నాయక్ లకు జన్మించిన మా నాన్న చిన్నతనంలోనే బెర్హంపూర్ లో క్రమశిక్షణతో పెరిగారు. ఆయన చదువులో మంచి ప్రతిభ చూపిన విద్యార్థిగా ఇంటర్మీడియట్ సైన్స్ పరీక్షలో మద్రాసు విశ్వవిద్యాలయంలో రెండవ ర్యాంకు సాధించారు. ఇంజినీరింగ్ చదవాలనే తపనతో పాట్నా యూనివర్సిటీలో నెలకు రూ.40 స్కాలర్ షిప్ (ఏ విధంగా చూసినా ఆ రోజుల్లో పెద్ద మొత్తం) తో చేరి, సివిల్ ఇంజినీరింగ్ లో గ్రాడ్యుయేషన్ ను డిస్టింక్షన్ తో పూర్తి చేశారు. తరువాత, అతని సర్వీసు సమయంలో, హైవే ఇంజనీరింగ్లో ఉన్నత విద్యా పరిశోధనలకు ఒడిశా ప్రభుత్వం ఆయనను ప్రముఖంగా పరిగణించి, అతని M.Tech కోసం యు.కె. లోని గ్లాస్గోకు పంపించారు. దీనిని అతను సులభంగా విజయవంతంగా పూర్తి చేశారు.

1948లో ఒడిషా ప్రభుత్వంలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరిన ఆయన, కాలక్రమేణా తన వృత్తి జీవితంలో అన్ని మెట్లు ఎక్కి చివరకు ఇంజనీర్ ఇన్ చీఫ్ గా, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిగా పదవీవిరమణ చేశారు. పదవీ విరమణ అనంతరం ఒడిశా బ్రిడ్జి కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఓబీసీసీ) ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. అతని అత్యుత్తమ ప్రదర్శన రికార్డును దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం 1984 లో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన వరల్డ్ రోడ్ కాంగ్రెస్ కు అతన్ని నియమించింది. ఏ రకంగా చూసినా, తన బలమైన ఉద్యోగ పరిజ్ఞానం పునాదిపై ఆధారపడిన నిజాయితీగల, కష్టపడి పనిచేసే అధికారిగా తనకంటూ ఒక బలమైన ఖ్యాతిని ఏర్పరుచుకున్నాడు. నిర్భయత, నిర్మోహమాటత, స్వేచ్ఛాయుత కమ్యూనికేషన్, సహకారం, సహోద్యోగులతో సహానుభూతి వంటి లక్షణాల మేళవింపు ఆయన వ్యక్తిత్వానికి వన్నె తెచ్చాయి.

నేను ఎంతగానో ఆరాధించే మా నాన్నగారిలో ఒక అద్భుతమైన లక్షణం ఏమిటంటే, ఆయన సమాజానికి చెందిన వ్యక్తి. ఇరుగుపొరుగువారు, స్నేహితులు, బంధువులు, సహోద్యోగులు, సేవకులు లేదా తెలియని వ్యక్తులు కూడా సహాయం మరియు మద్దతు కోసం ప్రజలకు అవసరమైనప్పుడు ఇతరులకు అండగా నిలిచే అతని అలుపెరగని ధోరణికి సారూప్యత లేదు. ఏ హోదాలోనైనా, ఏ పరిస్థితిలోనైనా ఆయన గురించి తెలిసిన వారందరి హృదయాల్లో ఆయన స్వభావమే సుస్థిరమైన ఆరాధనా స్థానాన్ని ఏర్పరుచుకుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. సత్యసాయి ట్రస్ట్, ఇండియన్ రోడ్ కాంగ్రెస్, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఆలిండియా శిష్టకరణం సొసైటీ వంటి సామాజిక, వృత్తిపరమైన సంస్థల్లో క్రియాశీలకంగా పనిచేశారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ పత్రికలు, మ్యాగజైన్లకు క్రమం తప్పకుండా వ్యాసాలు రాయడం ద్వారా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతరులకు చేరవేస్తూనే ఉన్నారు.

జీవితం పట్ల ఆయన అనుసరిస్తున్న దృక్పథం, పాజిటివిటీ స్ఫూర్తి, యోగా, ఫిజికల్ ఫిట్ నెస్ పట్ల ఆయనకున్న మక్కువ గురించి ప్రస్తావించకపోతే నేను పెద్ద తప్పు చేసినట్టే అవుతుంది. ఇవన్నీ 2015 లో 89 సంవత్సరాల వయస్సులో మరణించే వరకు చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి సహాయపడ్డాయి. అతనిలోని ఈ లక్షణాలు నిజంగా ఇతరులు అనుకరించడానికి ఉదాహరణలు.

అతని గురించి నా ఆలోచనలు అంతులేనివి, అవి ఏ ప్రదేశానికి లేదా కాలానికి బంధించబడవు .... నా ప్రార్థనలు మాత్రమే మిగిలి ఉన్నాయి, ఆయన తన పరలోక నివాసం నుండి మనందరిపై తన ఆశీర్వాదాలను ప్రభువు పాదాల వద్దనుండి కురిపిస్తూనే ఉండాలి.

*ప్రియదర్శి పట్నాయక్,*
*చెన్నై*

## వ్యవస్థాపక సీమ

### జయభూషణ్ ఆగ్రో ప్రారంభం

శ్రీ డొంకాడ జయభూషన్ విశాఖపట్నంలో సిరిపురం డబ్ల్యు.ఎన్.ఎస్ బస్ స్టాప్ ఎదురుగా జయ భూషణ్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ తెరిచారు. వారికి శుభాకాంక్షలు.



# ఆరోగ్యమస్తు

## కాలేయము – హెపటైటిస్ ఇన్ఫెక్షన్లపై అవగాహన

## –డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో చాలామందిని హెపటైటిస్ వైరస్ ఇబ్బంది పెడుతుంది. దీని ప్రభావము వ్యాధి పూర్తిగా ముదిరే వరకు తెలియకపోవడం వలన ఎంతోమందికి మరణానికి గురి అవుతున్నారు. మన శరీరంలో ఈ కాలేయము అతిపెద్ద అవయవము మరియు అతిపెద్ద రసాయన కేంద్రము, దాదాపు అయిదు వందల రకాల పనులను నిర్వహిస్తుంది. ఆహారములో కొవ్వులను శక్తిగా మారుస్తుంది. జీర్ణ శక్తికి అవసరమైన పైత్యరసమును ఈ కాలేయము నిరంతరము స్రవిస్తుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ కణాల నుండి మన శరీరానికి అవసరమైన ఇనుమును తయారు చేస్తుంది. శరీరావయవములలో ఏర్పడిన హానికర పదార్థాలను విసర్జిస్తూ మనకు రక్షక కవచంలా పనిచేస్తుంది.

ఇంతటి క్రియాశీలక మైన ఈ కాలేయానికి నేడు హెపటైటిస్ ఇన్ఫెక్షన్లు అతిపెద్ద విపత్తు గా పరిణమిస్తున్నాయి. కలేయానికి వచ్చే హెపటైటిస్ వ్యాధి కలేయాన్ని పూర్తిగా పాడు చేసి మళ్లీ బాగు చేయలేనంత స్థితి వరకు వచ్చి లివర్ సిరోసిస్ కలిగించి చివరకు లివర్ క్యాన్సర్ గా మారును. అయితే ఈ కాలేయానికి వచ్చే హెపటైటిస్ వైరస్ లు ఏ, బి, సి, డి, ఈ, అని 5 రకాలు ఉన్నాయి. కాలేయానికి వచ్చే వాపును హెపటైటిస్ అంటారు. అయితే హెపటైటిస్-ఏ, ఈ ఇన్ఫెక్షన్లు వాటంతట అవే తగ్గిపోతాయి. దీనినే మామూలు భాషలో పచ్చకామెర్లు అంటారు.

అయితే బి, సి వైరస్లు మాత్రము చాలా ప్రమాదకరమైనవి. చాలా విచిత్రమైన విషయం ఏమిటంటే హెపటైటిస్ వ్యాధి బారిన పడిన వారికి నూటికి 80 మందికి ఈ విషయం తెలియక పోవడం వల్ల జబ్బులు బాగా ముదిరి తెలిసే సమయానికి ఏమీ చేయలేని స్థితికి చేరుకుంటుంది. సంవత్సరానికి పది లక్షల మంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈ వ్యాధి ఒక నిశ్శబ్ద శత్రువు గా ఉంటుంది.

లక్షణాలు ఏమనగా – కామెర్లు, పొట్టలో నీరు చేరడం, కాళ్లవాపులు, మత్తుగా ఉండడం, వాంతులు, వికారము, విరోచనాలు, ఆకలి లేకపోవడం, శక్తి తగ్గడం, కడుపు నొప్పి, నీరసించిపోవడం, బిపి షుగర్ ఉన్న వారిలో ఈ వ్యాధి లక్షణాలు మరింత తీవ్రంగా ఉంటాయి.

కారణాలు ఏమనగా – జీవనశైలి మార్పులు, వ్యసనాలు అనగా పొగాకు, చుట్ట, బీడీ, సిగరెట్ కాల్చడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం, కలుషిత నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వలన, వ్యాధి ఉన్నవారికి సూదులతో పొడిచిన పచ్చబొట్లు ఇతరులకు వాడినప్పుడు, చెవులు ముక్కులు కుట్టించు కున్నప్పుడు, కలుషిత రక్తం మార్పిడి వలన, సూదులు స్టెరిలైజ్ చేయకపోవడం వలన, కాలేయంలో ఎక్కువ కొవ్వు చేరడం వలన ఫ్యాటి లివర్ డిసీజ్ వస్తుంది.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా – లివర్ ఫంక్షన్ టెస్ట్, కడుపు అల్ట్రాసౌండ్ స్కానింగ్, కడుపు సి.టి స్కాన్, లివర్ ఎంజాయ్మ్ వైరల్ లోడ్ పరీక్షలు, పి.సి.ఆర్ టెస్ట్ లు, జీర్ణాశయ ఎండోస్కోపీ టెస్ట్ లు, ఫైబ్రో స్కాన్.

నివారణ – వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యము. కలుషిత నీరు ఆహారము తీసుకోకూడదు. ఈ వ్యాధి గర్భిణీ నుండి బిడ్డకు కూడా సంక్రమించును. ఈ వ్యాధికి వ్యాక్సిన్ కూడా ఉంది. జనరల్ గా మూడు సార్లు ఇస్తారు, బిడ్డ పుట్టినప్పుడు తర్వాత ఆరు నెలలకు ఒకసారి ఈ టీకా ఇస్తారు. ఈ వ్యాధికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి. ప్రోటీన్ విటమిన్స్ ఉన్న ఆహారం ఇవ్వాలి.



ఇది పెద్ద సమస్య ఏమీ కాదు. హెపటైటిస్ దీర్ఘకాలంగా ఉంటుంది కానీ ఎటువంటి లక్షణాలు చూపించకపోవడంతో, ఉన్న వ్యాధి ముదిరి లివర్ సిర్రోసిస్ గా మారి చివరకు లివర్ క్యాన్సర్గా మారి మరణమునకు దారితీయును.

పై విధంగా ప్రపంచ హెపటైటిస్ దినము సందర్భంగా కాలేయ వ్యాధులపై ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా – విశాఖ జిల్లా కన్వీనర్ – సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు హెపటైటిస్ ఎలా వస్తుంది, లక్షణాలు ఏమిటి, కారణాలు, నివారణ, వ్యాధి చికిత్స, వ్యాధి పరీక్షలపై అవగాహన కలిగించారు.

## వేసవిలో వడదెబ్బ మీద అవగాహన

వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడనివి, మరియు ప్రథమ చికిత్స మొదలైన విషయాలు కింద చార్ట్ లో వివరంగా చూపబడ్డాయి.

అందరూ చాలా జాగ్రత్తగా తీసుకోవాలని మనవి.



# ఆరోగ్యమస్తు

## ఇటీవల ఎక్కువవుతున్న అకాలమరణాలు, ఆకస్మిక మరణాలు – తీసుకోవలసిన చిరు జాగ్రత్తలు

ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా, పది సంవత్సరాల పిల్లల నుండి యువకులు, పెద్దవారు అకస్మాత్తుగా చనిపోవడం జరుగుతోంది. సడెన్ గా గుండెపోటుతో మరణించడం జరుగుతోంది. ప్రపంచం మొత్తంమీద అన్నిదేశాలలో ఈ పరిస్థితి ఉన్నది.

ధైర్యంగా ఈ క్రింది చిన్న జాగ్రత్తలు తీసుకోండి.

1) వ్యాయామం, నడక ఇలాంటివి క్రమంగా, రెగ్యులర్ గా కొంచెంకొంచెంగా చేయాలి. ప్రతీరోజు వీలయినంతవరకు ఒకే టైముకి చేయాలి. టైము లిమిట్ అరగంట లేదా గంట ఖచ్చితంగా చేయాలి. అంతేగాని వారినికోసారి ఎక్కువ వ్యాయామం చేసేస్తాననుకోకూడదు. అది ప్రమాదం: అధిక వ్యాయామం వలన కాదు. చాలారోజులు వ్యాయామం లేకపోవడం వలన వస్తుంది. అందుకని వ్యాయామం మానేస్తే, వెంటనే ఒక్కసారే ఎక్కువ వ్యాయామంచేయకుండా, కొద్దికొద్దిగా చేయడం మొదలు పెడుతూ రెగ్యులర్ గా వ్యాయామం చేస్తుండాలి.

2) అలాగే తీసుకుంటున్న ఆహారంకూడా. ప్రతిరోజు ఒకే టైముకి మూడు పూటలా కొద్దికొద్దిగా తినాలి. బ్రేక్ ఫాస్టు ఎక్కువ తీసుకోవాలి. రాత్రి తక్కువతినాలి. అంతేగాని రెండు పూటలు బిజీ పనిలో పడిపోయి మూడు పూటల తిండీ ఒకేసారి తినేస్తాననకూడదు. అదీ ప్రమాదమే.

3) మంచి నీరు కూడా, గోరువెచ్చని నీరు నెమ్మదిగా, సిప్ చేస్తూతాగాలి. చాలాసార్లు తాగాలి. బోటిల్ లో నీరు గడగడా తాగితే గాలి బుడగలతో ఇబ్బందుల పాలవుతారు. అలా ఆత్రంగా ఎపుడూ మంచినీరు తాగకూడదు, తిండి తినకూడదు. ఇది అలవాటు చేసుకోండి. ఉదయం టిఫిన్ తయారవకపోయిన పక్షంలో రాత్రి చేసిన టిఫిన్ రెడీగా ఉంటే దానిని నుష్టుగా తినండి. ఆఫీసుకెళ్ళడానికి అరగంటముందే తినడం ముగించాలి. గాబరావద్దు.

4) రాత్రి సమయంలో మేలుకుని పనిచేస్తుండడం, అధికంగా ఓవర్ టైమ్ చేయడం, సంపాదన, ఆదాయం అధికమే ధ్యేయంగా పనిచేయడం, శారీరక, మానసిక శ్రమ ఎక్కువచేయడం, అది కూడా ఎక్కువ రోజులు నిరంతరంగా చేయడం కూడా ప్రమాదకరమే. పని కూడా అతి పనికిరాదు. కొద్దికొద్దిగా ప్రతిరోజు ఒక క్రమపద్ధతిలో, నియమం ప్రకారం పనిచేస్తుండాలి. అత్యాశ పనికిరాదు. సరిపడా నిద్ర, విశ్రాంతి మీరు తీసుకోవడం చేయాలి.

5) చాలామంది బయటి తిండికి అలవాటుపడ్డారు. పిజ్జాలు, బర్గర్ లు, నూనెతోను, ఎక్కువ ఉప్పు వేసి తయారు చేసిన ఆహార పదార్థాలు ప్రతి రోజు నిరంతరం తినడం కూడా ఆరోగ్యానికి హానికరం, ప్రమాదం. వీలయినంతమేరకు ఇంటిలో వండుకుని తినడమే మంచిది. బయటి తయారుచేసిన పదార్థాలు రుచిగా ఉండి అనారోగ్యాన్ని కలిగిస్తాయి. వాటిని పూర్తిగ మానేయడమే మంచిది. అధికంగా కొవ్వు ఉండే తినుబండారాలను తినకుండా ఉండాలి. హెల్దీ, లో ఫాట్ డైట్ తీసుకోవాలి.

6) అతిగా మొబైల్ ఫోన్ వాడడం, అలా మొబైల్ ఫోన్ ను అరచేతితో పట్టుకుని ఫోన్ మాటాడడం, గేమ్స్ ఆడడం, గంటల తరబడి వాట్సాప్ లాంటివి చూడడంవలన, చేయి అదేపనిగా కదలకుండా ఉంచడంవలన, రక్తప్రసరణ నార్మల్ గా ఉండడం జరగక, చేతులు వచ్చుబడిపోయే అవకాశం ఉంటుంది. అదీ గుండె పని తీరుని ప్రభావితం చేస్తుంది. దీనికోసం రెండు అరచేతులతో చప్పట్లు కొట్టడం, లేదా మాస్టర్ డ్రిల్ వ్యాయామాలు చేయడం, లేదా భజనలు చేయడం, చేతితో ఫిజికల్ గా రకరకాల పనులు చేస్తుండడం చేయాలి. అలాగే మొబైల్ ఫోన్ ని అదేపనిగా చేతితో పట్టుకుని వాడడం తగ్గించుకోవాలి. అలాగే మొబైల్ ఫోన్ మన శరీరానికి దగ్గర ఉంటే రేడియేషన్ ఎఫెక్టు కొంత ఉండే అవకాశం ఉంది. అవసరమైతే తప్ప ఫోన్ వాడకండి.

7) ఎమోషనల్ అబ్ నార్మాలిటీస్ మరియు సిగరెట్ స్మోకింగ్, అలాగే మద్యం సేవించడం కూడా ప్రమాదకరమే. వాటికి సాధ్యమైనంతవరకు దూరంగా ఉండాలి.

8) చిన్నపిల్లలపై వత్తిడి పెట్టకండి. వారి బాల్యాన్ని ఆనందంగా గడపనివ్వండి. వేరే వారితో పోల్చి మీ పిల్లలకు చదువులోగాని, ఉద్యోగం సంపాదించడంలోగాని పెద్ద టార్గెట్ లు ఇచ్చి, ఒత్తిడికి గురిచేయకండి. వారిని గుండెపోటు మరణాలకు గురిచేయకండి. ఆ లేత మనసులను అనవసరపు ఆందోళనలకు గురిచేయకండి. భయభ్రాంతులకు గురిచేయకండి. ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గాబరా పెట్టకండి. వారు పిచ్చివారయినా అవుతారు. లేకపోతే గుండెపోటుకు గురవుతారు. ఆ ప్రమాదాన్ని నివారించండి.

9) మీ తాహతుకు మించి జీవించడానికి ప్రయత్నించకండి. అధికంగా అప్పులు చేసి ఆర్భాటాలకు పోకండి. అధిక సంపాదనకోసం అందరినీ మోసానికి గురిచేయకండి. ఇదీ మీ గుండెదడకు కారణమవుతుంది. అకాల మరణానికి కారణమవుతుంది. ఈ సమాజంలో రకరకాల వ్యక్తుల సంస్థల వ్యాపారంలో మీరు పావులవుతున్నారు, సమిధలవుతున్నారు. వారి వ్యాపారానికి మిమ్మల్ని మార్కెటుగా వాడడం అలవాటయిపోయింది. లోన్ యాప్ ల వాళ్ళు, ఇన్సూరెన్స్ వాళ్ళు, రియల్ ఎస్టేట్ వాళ్ళళ్ళు, అగ్రెసివ్ మార్కెటింగుద్వారా మిమ్మల్ని లోబరుచుకుని మీకు నష్టాన్ని కలిగించి వారు లాభాలు పొందుతారు. దానితో మీకు మానసిక క్షోభ. లోన్ యాప్ ల వాళ్ళు లోన్ తీసుకున్నంతవరకు మాయ మాటలు చెప్పి తీసుకున్న రెండో రోజునుండే మిమ్మల్ని సాధించడం ప్రారంభిస్తారు. అలాగే అన్ని సంస్థలవాళ్ళు కూడా. జాగ్రత్తగా ఉండండి. దూరంగా ఉండండి. అత్యాశకు పోకండి.

10) చేపలు అధికంగా తీసుకోవడం చేయాలి. దీనివలన ఒమేగా3 ఫ్యాటీయాసిడ్స్ లభిస్తాయి. లిపిడ్స్ పేరుకుపోకుండా కాపాడతాయి. చేపలు తిననివారు రెగ్యులర్ గా ఫిష్ ఆయిల్ అయినా తీసుకుంటుండాలి.

ఫిష్ ఆయిల్, చేపలలో ఒమేగా3 దొరుకుతుంది, అవి తినని శాఖాహారులకోసం. ఇతర ఒమేగా3 దొరికే పదార్థాలు అవిసెగింజలు, అవిసెనూనె, వాల్నట్స్ ఛియా సీడ్స్, సోయాబీన్ నూనె, కెనోలా నూనె, పెరుగు, మజ్జిగ, పాలు, సోయాడ్రింక్స్ మొదలైనవి. (చేపలు, గుడ్లు తిననివారు పై ఆహారపదార్థాలు తీసుకుంటే ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్స్ లభిస్తాయి.)

కాడ్ లివర్ ఆయిల్ కాప్స్యూల్స్, సెవన్ సీస్ కంపెనీవారివి అమెజాన్ లో దొరుకుతాయి. లేకపోతే పిక్ లో చూపించిన కంపెనీది 100 కాప్స్యూల్స్ 220/- రూ. జనరిక్ షాపులో 4-2-2024 నాడు తీసుకున్నాను. బాగుంది.

11) మీరు మీ పనికి అరగంటగాని, గంటగాని ముందు ఉండేలా చూసుకోండి. రాత్రి తొందరగా నిద్రపోయి ఉదయం ఒక గంటముందుగా లేచి మీ పనికి /ఆఫీసుకి ఒక గంట బిఫోర్ టైముండండి. అది చాలా విజయాలకి కీలకం. అందువలన రన్నింగులో బస్సు ఎక్కవలసిన పని ఉండదు .పరిగెట్టుకు వెళ్ళి బస్సు అందుకుని సీట్లో కూలబడిపోయినవారిని చూశాంకూడా. అలా కాకుండా ఒకసారి బస్సు మిస్సయితే మరొకదానిలో వెళ్ళచ్చు, ఎలాగూ గంట ముందే రెడీగా ఉంటారుకాబట్టి. ఒకోసారి లేటయినా వేరే ట్రాన్స్ పోర్టు ద్వారా వెళ్ళవచ్చు. గాబరా టెన్షన్ పడనక్కరలేదు.

12) ఎవరినీ అనవసరంగా తిట్టకండి. తిట్టినాసరే వెంటనే సర్దుకుని మంచి మాటలతో ఆకట్టుకోండి. అతనికి నిదానంగా వివరించండి. కష్టలు పెంచుకోకండి. రివెంజ్ ని మనసులో పెట్టుకోకండి. దానివలన అతనికన్నా ముందే మీరు పోయే అవకాశముంటుంది. అవసరాన్ని మించి ఎవరినీ తిట్టకండి. అందరూ సంతోషంగా ఉన్నట్లు చూసుకోండి.

అన్నిటినీ మించి ఏదో ఒక నిశ్శబ్ద సమయంలో ధ్యానం చేయండి. ప్రాణాయామం చేయండి. సింపుల్ యోగాసనాలు వేయండి. మీ ఇష్టదైవాన్ని ప్రార్థించండి.



*సదాశివుని లక్ష్మణరావు*

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం – 'నా ఆరోగ్యం, నా హక్కు'



2024 యొక్క థీమ్ 'నా ఆరోగ్యం, నా హక్కు'.

కరోనా ప్రపంచాన్ని ఎంతగా కలవరపెట్టిందో తెలిసిందే. అప్పటి నుంచి ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం ఏదైనా ఉందీ అంటే అది ఆరోగ్యం మాత్రమే. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆరోగ్యాన్ని అందించే ఆహారం, నిద్ర, వ్యాయామం వంటి అన్నింటి మీద శ్రద్ధ చూపుతున్నారు. ఇంటికి పరిమితమవటం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, శానిటైజర్లు వాడడం, టీకాలు వేయించుకోవడం, పుష్టికరమైన, సమతుల ఆహారం, వ్యాయమం వంటి వాటన్నిటి ప్రాధాన్యత ఒకే ఒక్క మహమ్మారి పూర్తి మానవ జాతికే గుర్తుచేసింది. ఈ అవగాహన కలిగించడానికి అందరికంటే ముందు స్పందించింది ప్రపంచ ఆరోగ్య సంస్థ అని చెప్పవచ్చు. పాండమిక్ మొదలైన తర్వాత ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భం మరింత సందర్భోచితం అయ్యింది.

ప్రపంచ మానవ ఆరోగ్యం ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించే దిశగా ఏప్రిల్ 7ను ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుతారు. ఈదే రోజున 1948 సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భావం జరిగింది. ఇపుడు ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థకు 76వ ఆవిర్భావ దినోత్సవం కూడా. ప్రతి ఏడాది ఏదో ఒక ఆరోగ్య సమస్య గురించి అవగాహన కలిగిస్తూ 76 సంవత్సరాలుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పనిచేస్తోంది. ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో పూర్తి ప్రపంచ దేశాలకు మార్గదర్శనం చేస్తూవస్తోంది.

*సేకరణ - జె వి చంద్రబాబు*

## మన సంపదలు

### భక్తి



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

భక్తి గురించి ఆలోచించడం ఆసక్తికరంగా ఉంటుంది. భారతదేశంలో భక్తికి ప్రసిద్ధి చెందిన, రాందాస్ మరియు కబీర్ వంటి అనేక మంది గొప్ప సాధువులు ఉన్నారు. ఒక యోగి, అతని సాధనా మార్గంలో భక్తిని పెంపొందించుకుంటాడు మరియు అతని జ్ఞానం పెరిగేకొద్దీ భక్తి తీవ్రమవుతుంది. ఒక సాధారణ స్థాయిలో, భక్తి లోతైన అంతర్దృష్టులు లేకుండా కేవలం కొన్ని ఆచారాలను నిర్వహిస్తూ ఉండడము వరకు మాత్రమే ఉంటుంది. అయితే సాధన అభివృద్ధి చెందుతున్నప్పుడు భక్తి అభివృద్ధి చెందుతుంది, మరియు లోతైన శరణాగతి పెంపొందుతుంది . ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే సంపూర్ణ శరణాగతి అవసరం. భక్తి అనేది కేవలం భావోద్వేగం మాత్రమే కాదు. ఉన్నత స్థాయి యొక్క లోతైన మరియు నిగూఢమైన జ్ఞానం. అటువంటి స్థాయిలలో భక్తి అనంతమైన ఆనందానికి ద్వారం అవుతుంది. సముద్ర ప్రవాహం అఖాతంలోకి ఎలా వస్తుందో, ఆలా మాయ ద్వారా వేరు చేయబడిన వ్యక్తిలోకి అనంతమైన ఆనందం ప్రవహిస్తుంది. సాధన సాగుతున్న కొద్దీ, భక్తి శరణాగతికి దారి తీస్తుంది మరియు శరణాగతి భక్తికి దారి తీస్తుంది.

భక్తి అభివృద్ధి చెందుతున్నప్పుడు, పరమాత్మే రక్షకుడు, తల్లి అనుగ్రహం ప్రత్యక్షము మరియు కర్తృత్వభావాలు అదృశ్యమవసాగుతాయి. కర్తృత్వభావము ఉన్నప్పుడు సరైన కారణాన్ని సృష్టించే బాధ్యత వ్యక్తికి ఉంటుంది. అతను ఫలితాలను పొందడానికి కష్టపడవలసి ఉంటుంది. అతను "కారణం మరియు ప్రభావ వలయముకి", కట్టుబడి ఉంటాడు. ఇది బాధాకరమైన జీవనం. అయితే నిజమైన శరణాగతి జరిగినప్పుడు, ద్వారాలు తెరుచుకుంటాయి. మరియు ఉన్నత లోకాలు ప్రేరేపిస్తాయి. కారణప్రపంచము దాటిన తరువాత అద్భుత ప్రపంచం. ఒక సాధకుడు ఆత్మసాక్షాత్కారమైన గురువు ద్వారా దీక్షను పొందినప్పుడు, అనంతం యొక్క బీజం అతనిలో ఏర్పడుతుంది. దానిని సాధన, యోగ, శరణాగతి మరియు భక్తి ద్వారా పెంపొందించుకోవచ్చు. పెంపకం అభివృద్ధి చెందుతున్నప్పుడు ద్వారాలు తెరవబడతాయి. సాధకుడు కర్తవ్యాన్ని వదులుకోవడం మొదలెడుతాడు, మరియు అదేకాలములో ఆనందం మరియు దైవిక మద్దతు అభివృద్ధి చెందుతూ ఉంటుంది. సాధకుడు కారణభూత ప్రపంచము నుండి కారణాతీత ప్రపంచానికి వెళుతూ దాని మద్దతుని పొందుతాడు.

కోరుకున్న ప్రభావాలు ప్రయత్నం లేకుండానే సృష్టించబడతాయి. మనస్సు చర్య నుండి విముక్తి పొందుతుంది మరియు స్వీకరణకు సిద్ధంగా ఉంటుంది. మనసు పరమార్థం నుండి స్వీకరించడం ప్రారంభమవుతుంది. మనస్సు విముక్తి పొందుతూనే ఉంటుంది. అటువంటి భక్తుల స్థితిని తన చుట్టూ ఉన్న ఇతరులు అనుభూతి చెందుతారు. అతని ఆనందమాయ కోసము, ఇతరుల శరీరాలకు దగ్గర అవుతుంది. ఈ దశలో రమణ మహర్షి బోధించిన "నేను ఎవరు" అనే విషయంపై లోతుగా విచారించడం భక్తుడికి ముఖ్యం. ఆనందము భక్తునికి మాత్రమే కాదు, అతని చుట్టూ ఉన్న జీవులలోకీ కూడా ప్రవహిస్తుంది. ఈ కారణంగానే అన్నమయ వంటి మహాభక్తులుని అందరూ అభినందించారు.

భక్తి ప్రబలంగా ఉన్నచోట అనుగ్రహం వ్యాపిస్తుంది. గురువే అనుగ్రహం. గురువు ప్రతిచోటా ఉన్నాడు. మీరు ఎటువైపు తిరిగినా భగవంతుని ముఖం ఉంటుందని ఖురాన్ చెబుతోంది. పూర్తిగా శరణాగతి చెందిన భక్తుని కోసం, అతని చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ కూడా దయను ప్రదర్శిస్తారు, ఎందుకంటే ప్రాథమిక సారాంశం అయిన గురువు, అనంతమైన ఆనందంగా అతని చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరిలో నుండి అతనిలోకి ప్రవహిస్తుంది. ఈ విధంగా ఒక భక్తుడు ఏకత్వం మరియు ప్రకృతితో అనుసంధానము చెందుతుంటాడు.

## ఐక్యవేదిక విశేషాలు




### ట్రోఫీ



ఇంతకు ముందు ఇక్కడ లేఖ అవార్డులు ప్రతిష్టాకమైందిగా ఎలా ఉండాలని, ఆ తర్వాత సమగ్ర మూల్యాంకన ప్రక్రియను ఎలా నిర్వహిస్తామని, ఆ తర్వాత ఇలాంటి కార్యక్రమానికి ఆర్థిక ప్రభావం ఎలా ఉంటుందనే దాని గురించి మేము మాట్లాడాము.

ఈసారి కాస్త రిలాక్స్ అయ్యి ట్రోఫీ ఎలా ఉండాలో మాట్లాడుకుందాం. ఆస్కార్ ట్రోఫీకి, ఫిల్మ్ ఫేర్ ట్రోఫీకి తిరుగులేని రీకాల్ వాల్యూ ఉంది. లేఖ ట్రోఫీకి కూడా అలాంటి విజువల్ అప్పీల్ ఉండాలని కోరుకుంటున్నాం. ఒక ఆన్లైన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్ మాకు ఇచ్చిన ఒక డిజైన్ ఇక్కడ చూపించబడింది.



అయితే, మేము మరిన్ని కొత్త ఆలోచనల కోసం చూస్తున్నాం. మీ మనసులో ఏదైనా డిజైన్ ఉంటే, ఈ పేజీ దిగువన ఇవ్వబడిన లేఖ ఎడిటోరియల్ బృందంలో ఎవరికైనా సంప్రదించండి. అన్ని ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని, ఒక డిజైన్ ను ఖరారు చేస్తాం.

### లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము.

మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న ముగ్గురు ఇమెయిల్ సబ్స్క్రైబర్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

### లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

### అంతర్జాలంలో ఐక్యవేదిక

| | |
|---|---|
| https://skiv.online<br>https://sistakaranam.org | కో-ఆర్డినేటర్:<br>భరత్ వికాస్ ((71717 82976 |
| https://skiv.online/VivahaVedika | కో-ఆర్డినేటర్:<br>నరేష్ డి (96405 67625) |
| facebook https://www.facebook.com/sistakaranam.community | కో-ఆర్డినేటర్:<br>యజ్ఞ వివేక్ (63018 56878) |